# ఎన్నికల శిక్షణకు అధికారులు హాజరు కావాలి

-జిల్లా కలెక్టర్ శశాంక

*మహబూబాబాద్, అక్టోబర్28, ప్రభాతవార్త*

ఎన్నికల శిక్షణ తరగతులకు అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. శనివారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెలాఖరులో నిర్వహించే ఎన్నికల శిక్షణ తరగతులకు విధులు కేటాయించిన అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. జిల్లాకేంద్రంలోని ఫాతిమా స్కూల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విడతల వారిగా శిక్షణ తరగతులు నిర్వహించేందుకు అధికారులు ప్రణాళిక.....



2లో..




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 29, అక్టోబర్ 2023 | 16 పేజీలు


# సెకండ్ లిస్ట్ ఎఫెక్ట్

2లో..






- ఓరుగల్లు కాంగ్రెస్‌లో కస్సుబుస్సు
- బరిలో ఉంటాం, ఓరుగల్లు పశ్చిమలో జంగా, పరకాలలో ఇనగాల
- కాంగ్రెస్ అదిష్టానానికి హెచ్చరికలు

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

కాంగ్రెస్ అదిష్టానం శుక్రవారం విడుదల చేసిన సెకండ్ లిస్టుపై ఓరుగల్లు కాంగ్రెస్ నేతలు అదిష్టానంపై కస్సు బుస్సు మీద ఉన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి హన్మకొండ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డికి అదిష్టానం టిక్కెట్ ఖరారు చేసిన విషయం తెలిసిందే.

# పట్టపగలు దొరికిన దొంగ.... రేవంత్‌రెడ్డి

వివరాలు 2లో..



- ఐదుకోట్లకు టికెట్ అమ్ముకున్న కాంగ్రెస్
- రిజెక్టెడ్ కాండిడేట్‌లకు కాంగ్రెస్ పార్టీ టికెట్‌లు ఇచ్చారు
- రాష్ట్ర వైద్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పట్టపగలు దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని, యాభై కోట్లు డబ్బులు పెట్టి పీసీసీ పదవి కొన్నారని ఈ విషయం ఆపార్టీకి చెందిన ఎంపీనే చెప్పారని రాష్ట్ర వైద్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఆత్మీయ సమావేశం శనివారం బీఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా వైద్యశాఖమంత్రి హరీష్‌రావు హాజరయ్యారు. ముందుగా మంత్రి హరీష్‌రావు ఆదిలాబాద్ నుంచి నేరుగా స్టేషన్‌ఘన్‌పూర్‌కు హెలిప్యాడ్ ద్వారా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి చేరుకోగా ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి, ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య స్వాగతంపలికారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి హరీష్‌రావు హాజరై మాట్లాడుతూ పార్టీలో అందరికి మంచి ప్రాధాన్యం ఉంటుందని, కార్యకర్తలు బేధాభిప్రాయాలు లేకుండా పనిచేయాలని, ఉమ్మడి వరంగల్‌లో అత్యధికంగా ఓట్లు రావాలన్నారు. సిద్దిపేట తరువాత నాకు ఇష్టమైన కార్యకర్తలు ఘన్‌పూర్‌లో ఉంటారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట స్టేషన్‌ఘన్‌పూర్

# సీఎం సభకు తరలి వచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు

16వ పేజీలో...



# కాశిబుగ్గ సర్కిల్ కార్యాలయం ఆకస్మిక... తనిఖీ



2లో..

- ఆర్ఐల పనితీరుపై అసంతృప్తి
- అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్

*వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

గత కొంతకాలంగా కాశిబుగ్గ సర్కిల్ కార్యాలయంలోని కొంతమంది ఆర్ఐల పనితీరు అలాగే వారిపై వస్తున్న అవినీతి ఆరోపణలు, విధుల పట్ల నిర్లక్ష్యం, ముఖ్యంగా సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు ఎలాంటి

# పోస్టల్ బ్యాలెట్ కోసం నంబర్ 7లోపు ఫారం12(డి) సమర్పించాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య



8లో...

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పోస్టల్ బ్యాలెట్‌కోసం అవకాశం కలిగి ఉండి దానిని వినియో గించదల్చిన వారు నంబరు 7వ తేదీలోపు నిర్ణీత ఫారం-12(డి) భర్తీచేసి సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు అందచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 80సంవత్సరాల వయసు పైబడిన సీనియర్ సిటిజన్లకు 40శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యాంగులకు, కోవిడ్ పాజిటీవ్ కలిగిన వారికి ఇంటినుంచే ఓటుహక్కును వినియోగించుకునే వెసలుబాటు ఉందన్నారు. అదేవిధంగా అత్యవసర సర్వీసులకు చెందిన వారికి ఎన్నికల సంఘం పోస్టల్

# సెకండ్ లిస్ట్ ఎఫెక్ట్

**మొదటి పేజీ తరువాయి :**

వరంగల్ పశ్చిమ నియోజక వర్గం నుండి హన్మకొండ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డికి అదిష్టానం టిక్కెట్ ఖరారు చేసిన విషయం తెలి సిందే. కాగా తనకే టిక్కెట్ వస్తుందని వరంగల్ పశ్చిమపై ఆశలు పెట్టుకొని ప్రచారం సైతం నిర్వహించిన వరంగల్ మాజీ డిసిసిబి అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి టిక్కెట్ రాకపోవడం పట్ల అదిష్టానం తీవ్ర అసంతృప్తితో నిప్పులు చెరిగారు. తన అను చరులతో సమావేశమై విలేకరుల సమా వేశం ఏర్పాటు చేసి గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇస్తామని చెబుతున్న అదిష్టానం మాట తప్పిందని పశ్చిమ అభ్యర్థిత్వం విష యంలో అది



ష్టానం పునరా లోచించు కోవాలని లేనిచో తాను కాంగ్రెస్ కార్య కర్తల కోరిక మేరకు బరిలో నిలుస్తానని పశ్చిమ ప్రజల ఆశీర్వాదంతో తాను గెలు స్తానని బిఆర్ఎస్‌ను తానే ఓడిస్తానని జంగా రాఘవరెడ్డి మీడియా సమావేశంలో కాంగ్రెస్ అదిష్టానాన్ని హెచ్చరించారు. గత పది సంవత్స రాలుగా పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జిగా ఉన్న ఇనగాల వెంకట్రా మ్‌రెడ్డిని కాదని బిజెపి నుండి ఇటీవలనే కాంగ్రెస్‌లో చేరిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డికి కాంగ్రెస్ అదిష్టానం టిక్కెట్ ఖరారు చేయడంతో పరకాల నియోజకవర్గ కార్యకర్తలను తన అనుచరులతో హన్మకొండలో ఇనగాల వెంకట్రాంరెడ్డి నిరసనకు దిగారు. తాను కూడా పరకాలలో బరిలో ఉంటానని ఇనగాల వెంకట్రాం రెడ్డి అదిష్టానాన్ని హెచ్చరించారు. కాగా ఇను గాలను సర్ది చెప్పడానికి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేం దర్‌రెడ్డి నిరసన చేస్తున్న ఇనగాల తన అను చరులతో మాట్లాడి ఈ విషయాన్ని అదిష్టానం దృష్టికి తీసుకెళ్తానాని నాయిని రాజేందర్‌రెడ్డి తెలిపారు. కాగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ఈసారి కలిసొచ్చే అవకాశాలు ఉన్నాయని సర్వత్రా చర్చ జరుగుతున్న నేపథ్యంలో టిక్కెట్ ఆషించిన ఆశావాహులు, రెబల్స్‌గా బరిలో దిగడానికి వ్యూహరచనలు చేస్తూ తన అనుచర గణంతో కాంగ్రెస్ అదిష్టానానికి అల్టిమేటం ఇస్తుండటంతో మరి అదిష్టానం వీరిని పిలుపించి బుజ్జగించే యోచనలో తెలుస్తోంది. మరి అదిష్టానం మాట వింటారా.. రెబల్స్‌గా ఇండిపెండెంట్‌గా బరిలో దిగుతారా? వేచి చూడాల్సిందే.



# కాశిబుగ్గ సర్కిల్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

**మొదటి పేజీ తరువాయి :**

ఎలాంటి సమాచారం లేకుండానే ఇటీవల చోటు చేసుకున్న కొన్ని పరిణామాల దృష్టా కాశిబుగ్గ సర్కిల్ కార్యాలయాన్ని అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ శనివారం ఆకస్మింగా తనిఖీ చేసి దస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారి చాంబర్, జనన, మరణ ధృవీకరణ విభాగం, పర్యవేక్షకుల, టౌన్‌ప్లానింగ్ విభాగాల్లో పర్యటించి రికార్డులు పరిశీలించి సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ చాంబర్‌లో ఏ ర్పాటు చేసిన సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్ఐల పనితీరు, ఫైళ్ల క్లియరెన్సు, ఇటీవల 12, 13, 14, 16, 28 డివిజన్ల పరిధిలో జరిగిన అసె స్మెంట్ నెంబర్‌ల అవకతవకలు, తదతర అంశాలపై సమీక్ష నిర్వహించి తగు సూచ నలు ఇచ్చారు. సిటిజన్ ఛార్జును పక్కాగా అమలు చేయా లని, కాశిబుగ్గ సర్కిల్ పరిధిలో పన్నుల వసూళ్లలో అనుకు న్నంత పురోగతి లేదని, రోజువారీ వసూళ్ల లక్ష్యాలను చేరుకో వాలని, లేకుంటే చర్యలు తప్పవని ఆర్ఐలను హెచ్చ రించారు. దీర్ఘకాలం దస్త్రాలను పెండింగ్ లేకుండా అవినీతికి అస్కారం లేకుండా పూర్తి పారద ర్శకంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదే శించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమి షనర్ కృష్ణారెడ్డి, రెవెన్యూ అధికారి షహజాది బేగం, పర్యవేక్షకులు హబీబ్, ఆర్ఐలు విజయ్, సోహైల్ తదితరులు పాల్గొన్నారు.



# పట్టపగలు దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి

**మొదటి పేజీ తరువాయి :**



ఉమ్మడి వరంగల్‌లో అత్యధికంగా ఓట్లు రావాలన్నారు. సిద్దిపేట తరువాత నాకు ఇష్టమైన కార్యకర్తలు ఘన్‌పూర్‌లో ఉంటారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట స్టేషన్‌ఘన్‌పూర్ అని ఎమ్మెల్యే రాజన్నతో చర్చించినట్లు, రాజన్నతో ఉన్న కార్యకర్తలకు తగిన మద్దతు కూడా ఉంటుందన్నారు. మోసానికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ అని, పట్టపగలు దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి పీసీసీ పదవిని 50కోట్లు పెట్టి కొన్నారని ఆ పార్టీకి చెందిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డినే బహిర్గతం చేశారన్నారు. అది తప్పు అయితే రాహుల్‌గాంధీ చర్యలు తీసుకోవాలి కదా అన్నారు. కాగా, పార్టీ టికెట్లను ఐదుకోట్లకు అమ్ముకుంటున్నారని, ఇలాంటి వారి చేతిలో కాంగ్రెస్ పార్టీ ఉందని, వారికి అభ్యర్థులు దొరకక



రిజెక్టు చేసిన వారిని చేర్చుకుంటున్నారని ఆరోపించారు. నియోజకవర్గాలో పోటీచేసే దిక్కులేని కాంగ్రెస్‌కు గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేటలో పోటీచేస్తారట అని ఎద్దేవా చేశారు. మోసానికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ అని, నాటకాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్‌పార్టీ అని దుయ్యబట్టారు. 2009ఎన్నికల్లో చెప్పినవి అమలు చేయనేలేదని విమర్శించారు. చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించామని, చెప్పింది చేశామని, చెప్పనిదికూడా చేసినట్లు తెలిపారు. కేసీఆర్ భరోసా పేరిట మన మేనిఫెస్టో ఉందని, ప్రతీ గడగడపకు తీసుకెళ్లాలని, రైతుబంధు సృష్టికర్త కేసీఆర్, అని, రైతుకే డబ్బు ఇచ్చిన ఒకే ఒక్కడుకేసీఆర్ అన్నారు. ఎకరాకు పదివేలు ఇచ్చాడని దానిని పదహారు వేలకు పెంచ బోతున్నామని, పెన్షన్ ఐదువేలు పెంచ బోతు న్నామని, అదేవిధంగా 400లకే గ్యాస్‌సిలిండర్ ఇవ్వ బోతున్నామని, సౌభాగ్యలక్ష్మీ ద్వారా మహిళలకు 3వేలు ఇవ్వబోతున్నామన్నారు. అలాగే రేషన్‌కార్డు ఉన్న వారికి ఆరుకిలోల సన్నబియ్యం, ఏటా 1300కోట్లు ఎక్కువ ఖర్చు అవుతున్నా సీఎం కేసీఆర్ లెక్క చేయడం లేదన్నారు. గురుకులాల్లో ఇప్పటికే సన్నబియ్యం ఇస్తు న్నామని, ఇకనుంచి పెద్దలకు కూడా సన్న బియ్యం ఇస్తామన్నారు. రైతుబీమా మాదిరిగా



ఐదులక్షల బీమా కోటి కుటుంబాలకు చేయ బోతున్నట్లు తెలిపారు. అసైండ్ ల్యాండ్స్‌కు పూర్తి హక్కులు ఇవ్వబోతున్నామన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా 15లక్షల చికిత్స ఉచితంగా అం దించడం జరుగుతుందన్నారు. స్టేషన్ ఘన్‌పూర్‌ను నిండుకుండలాగా మార్చింది సీఎం



కేసీఆర్ అని మహిళలకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చింద న్నారు. కడియం శ్రీహరి మంచి నాయ కులు అని, రాజన్న, శ్రీహరి ఇద్దరు కలిసి నియోజ కవర్గం అభివృద్ధికి కృషిచేస్తారని, కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో మంత్రులు ఎర్రబెల్లి దయా కర్‌రావు, సత్యవతిరాథోడ్, ఎంపీ పసు నూరి దయాకర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి, ఎమ్మెల్యే డాక్టర్ టి. రాజయ్య, స్థానిక ప్రజాప్రతి నిధులు, నాయకులు పాల్గొ న్నారు.

## ఎన్నికల శిక్షణకు
# అధికారులు హాజరు కావాలి

**మొదటి పేజీ తరువాయి :**



మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ.. ఈ నెలాఖరులో నిర్వహించే ఎన్నికల శిక్షణ తరగ తులకు విధులు కేటా యించిన అధికారులు తప్పని సరిగా హాజరు కావాల న్నారు. జిలా కేంద్రం లోని ఫాతిమా స్కూల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విడతల వారిగా శిక్షణ తరగతులు నిర్వ హించేందుకు అధికారులు ప్రణాళిక రూపొందిం చుకోవా లన్నారు. శిక్షణ తరగతులకు హాజరయ్యే అధికారులకు తగు సమాచారం పంపేలా బల్క్ మెసేజ్ ప్రక్రియను వినియోగించుకోవాలని జిల్లా మేనేజర్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పి డిప్యూటి సీఈవో నర్మద, సిపిఓ స్టాటిస్టికల్ ఆఫిసర్ విజయలక్ష్మి, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల శిక్షణా కేంద్రాన్ని పరిశీలించిన వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషా

**పిఓ, ఎపిఓలకు ఈవిఎంల నిర్వహణపై శిక్షణా తరగతులు**

*వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 28, ప్రభాతవార్త*



వరంగల్ (తూర్పు) 106 నియోజకవర్గానికి సంబంధించిన ప్రిసైడింగ్ (పిఓ), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి (ఎపిఓ)లక ఈనెల 31 నుంచి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవిఎం)ల ద్వారా ఓటు వేసే విధానం, నిర్వహణ తీరుపై శిక్షణ ఇవ్వనున్న నేపథ్యంలో ఎల్‌బి కళాశాలలో ఏర్పాటు చేసిన శిక్షణా కేంద్రాన్ని వరంగల్ (తూర్పు) రిటర్నింగ్ అధికారి, బల్దియా కమిషన్ షేక్ రిజ్వాన్ బాషా శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఓ మాట్లాడుతూ శిక్షణకు తగిన ఏర్పాట్లు చేయాలని, తొలి విడతలో భాగంగా ఈనెల 31 నవంబర్ 1,2 తేదీల్లో పిఓలు, ఎ పిఓలకు మూడు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈవిఎంలను వినియోగించే విధానం, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్ల నిర్వహణ తీరు తదితర అంశాలపై మాస్టర్ ట్రైనీలు శిక్షణ అందజేస్తారని, శిక్షకులకు ఎలాంటి అసౌకర్యం కలకుండా విస్తృతంగా ఏర్పాట్లు చేయాలని, ఇలాంటి అవకాశాన్ని పిఓలు, ఏపిఓలు సద్వినియోగం చేసుకుని అనుమానాలను నివృత్తి చేసుకోవాలని ఆర్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వరరావు, మాస్టర్ ట్రైనీ సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో ఫ్లైయింగ్ స్క్వాడ్ ముమ్మర తనిఖీలు

*వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 28, ప్రభాతవార్త*



ఎన్నికల నియామవళి అమల్లోకి వచ్చిన సందర్భంగా వరంగల్ మహానగరంలో పలు చోట్ల ముమ్మరంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేపట్టాయి. ఈ సందర్భంగా పోచమ్మ మైదాన్ జంక్షన్, నాయుడు పెట్రోల్ పంప్ వద్ద గల చెక్‌పోస్టు వద్ద ఫ్లైయింగ్ స్క్వాడ్‌తో కలిసి తనిఖీ చేసిన జిడబ్ల్యుఎంసి కమిషనర్, వరంగల్ తూర్పు ఆర్ఓ షేక్ రిజ్వానా బాషా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో అధికారులు మాధవిరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 16 కిలోల ఎండుగంజాయి పట్టివేత



నెక్కొండ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

నెక్కొండలో గల రైల్వే స్టేషన్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి వైపు గల గుండ్రపల్లి రోడ్డు వైపు తుంగపిండి రాము అనే వ్యక్తి అరుణ్అక్కనగర్ కాలనీ జైపూర్ మండలం మంచిర్యాల జిల్లాకు చెందిన ఈ వ్యక్తి రెండు సంచులలో సుమారు 16 కేజీల ఎండు గంజాయి పట్టుకొని రైల్వే స్టేషన్ నుండి బయటికి వస్తుండగా అతనిని పట్టుకొని అతని వద్ద నుండి 16 కేజీల ఎండు గంజాయిని స్వాధీన పర్చుకోవడమైనది. అతడు ఈ యొక్క గంజాయిని ఒరిస్సా రాష్ట్రానికి చెందిన బైన దినేష్ అనే వ్యక్తి నుండి కొనుగోలు చేసి వరంగల్ పరిసర ప్రాంతాల్లో అమ్ముకోవడానికి వస్తూ వరంగల్ రైల్వే స్టేషన్‌లో దిగితే అక్కడ పట్టుకుంటారని ఎవరికి అనుమానం రాకుండా నెక్కొండ రైల్వే స్టేషన్‌లో దిగి బస్సు పై వరంగల్ వెళ్లవచ్చునని తెలిపారు. అతని వద్ద నుండి సుమారుగా 4లక్షల విలువైన ఎండుగంజాయి స్వాధీన పర్చుకొని కేసు నమోదు చేశారు. ఇటు నేరస్తున్ని పటుకోవడంలో పోలీస్ సిబ్బంది ఎస్ఐ జానిపాషా, సిబ్బంది రమేష్, అన్వర్, ఆర్‌పిఎస్, సిబ్బంది పట్టుకోవడంలో ప్రతిభ చూపిన వారిని సిఐ హతిరాం అభినందించడమైనది

# నేరాలు-దారుణాలు

## మనస్థాపానికి గురై విద్యార్థి మృతి



నెక్కొండ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

చదువుల్లో రాణించక వ్యవసాయ పనులు చేస్తూ మనస్థాపానికి గురైన ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని అప్పల్‌రావ్ పేటలో శనివారం చోటుచేసుకుంది. మృతుడు వడ్డెన హర్షవర్ధన్(19) తండ్రి నాగరా గత మూడేళ్లుగా పది ఫేయిల్ అవుతూ వ్యవసాయ పనులు చేసుకుంటూ మనస్థాపానికి గురై ఇంటికెన్నె రైల్వే స్టేషన్‌లో రైలు క్రింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో తల మొండం వైర్ ఆఫ్ లైన్ ట్రాక్ మధ్య పడి అక్కడికక్కడే మృతిచెందారు. మృతుని శవాన్ని శవపంచనామ నిర్వహించి అతని తండ్రికి అప్పగించినట్లు నెక్కొండ ఎస్ఐ పేర్కొన్నారు.

# ప్రతి కార్యకర్త సైనికుడిలా పాటుపడాలి



దుగ్గొండి, అక్టోబర్ 28, ప్రభాతవార్త

ప్రతి కార్యకర్త సైనికుడిలా నిరంతరం పాటుపడాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని ముద్దునూరు గ్రామంలో వివిధ పార్టీల నుండి దొంతి మాధవరెడ్డి సమక్షంలో పలువురు చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఉంటుందన్నారు. స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ నిరుపేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలిచారన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలను గ్రామాల్లో గడప గడపకు తీసుకెళ్లి ప్రజలకు అవగాహన పరచాలన్నారు. రాభోయే రోజుల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా నిరంతరం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా నిరంతరం పాటుపడాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు, వసుల సదానందం, చేరాలు, కృష్ణ, కుమారస్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన దొంతి



నెక్కొండ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని తోపనపల్లి గ్రామానికి చెందిన వేముల శంకర్‌లింగం అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఒర్సు తిరుపతి, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రావుల మహిపాల్‌రెడ్డి, తోపనపల్లి గ్రామ అధ్యక్షులు వరె సూరయ్య, చాగంటి తిరుమల్, బండారి రమేష్, రాజు శివకుమార్, చంద్రహాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్థ అభివృద్ధే లక్ష్యంగా గిరిజనులతో మమేకమై పని చేయాలి

జీసీసీ జీఎం సీతారాం నాయక్



ఏటూర్‌నాగారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త :

సంస్థ అభివృద్ధే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది గిరిజనులతో మమేకమై పనిచేయాలని జీసిసి జనరల్ మేనేజర్ సీతారాం నాయక్ అన్నారు. స్థానిక ఐటిడిఏ సమావేశ మందిరంలో శనివారం అటవీ ఉత్పత్తులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఏటూర్‌నాగారం డివిజన్ పరిధిలోని ఆరు సొసైటీలు మహదేవ్‌పూర్, ఏటూర్ నాగారం, వెంకటాపూర్, ములుగు, నర్సంపేట్, మననూర్ ( శ్రీశైలం ) అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీతారాం నాయక్ పాల్గొని మాట్లాడుతూ గిరిజనులతో అవినాభావ సంబంధం ఏర్పరుచుకొని గిరిజనులకు సేవ చేస్తూ వారికి ఆధాయ వనరులను కల్పిస్తూ గిరిజన సహకార సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటు పడాలని సూచించారు. కార్యాచరణతో పనిచేస్తే అసాధ్యమనేది ప్రపంచంలో ఏది లేదని, ప్రతీది సాధ్యమేనని దీనిని దృష్టిలో పెట్టుకొని పని చేయాలని సూచించారు. గిరిజనుల నుండి వస్తున్నటువంటి వినతుల మేరకు అటవీ ఉత్పత్తులు రేట్లు పెంచే ప్రతి పాధనను త్వరలో ప్రకటిస్తామని అన్నారు. అటవీ ఉత్పత్తులను బ్లాక్ మార్కెటింగ్ చేసే దళారులు ఉన్నారు కాబట్టి జాగ్రత్త వహిస్తూ వంద శాతం రిజల్ట్ వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం జీసిసి డిఎం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ నుండి ఈ సారి కోటిరూపాలయ విలువ చేసే 2000 వేల క్వింటాల విషముష్టి గింజలు కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకొని సంస్థకు మంచి పేరు తీసుకొచ్చేలా కృషి చేయాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జీసిసి బిఎంలు దేవ్, హరిలాల్, సమ్మయ్య, సంతోష్, సేల్స్‌మెన్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిక



దుగ్గొండి, అక్టోబర్ 28, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి నిరుపేదకు అండగా నిలుస్తున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పొనకల్ గ్రామం నుండి వివిధ పార్టీల నుండి పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. రైతుల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి మనోధైర్యం కల్పిస్తున్నారన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మగాని ఊర్మిళ వెంకటేశ్వర్లు, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిళి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిటిసి బండి జగన్నాథం, పిండి కుమారస్వామి, మేర్గు రాంబాబు, శంకేషి కమలాకర్, వలుస రామూర్తి, వంగేటి అశోక్, రవి, శ్రావణ్, ఎండి. లాల్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



నర్సంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని లక్నెపల్లి గ్రామంలో గ్రామ సేవకురాలిగా పనిచేస్తూ మిషన్ భగీరథ కార్యాలయంలో అటెండర్‌గా నియమింపబడిన బండి మానస పాముకాటుతో మృతిచెందారు. ఆమెకు ఉండబడిన ఇద్దరు మైనర్ పిల్లలు అనాథలుగా అయినందున ఆ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రిటైర్డ్ రెవిన్యూ ఎంప్లాయిస్, సోషల్ సర్వీస్ క్లబ్ ఉమ్మడి వరంగల్ జిల్లా పక్షాన ఇరువురికి చిన్నారులకు 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ తహసీల్దార్ అయిన మార్గం కుమారస్వామి, బండి యాదగిరి, గట్టు ఉప్పలయ్య, కట్టంగూరి నర్సింహారెడ్డి, నెల్లుట్ల అశోక్, జెండ అంబయ్యలు స్వయంగా వచ్చి పిల్లలకు వారి నాయనమ్మ అయిన ఈశ్వరమ్మ సమక్షంలో అందించారు.

## బిఆర్ఎస్ యూత్ విభాగం మండల కార్యదర్శిగా సతీష్



చెన్నారావుపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త

భారత రాష్ట్ర సమితి యూత్ విభాగం మండల కార్యదర్శిగా మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన కన్నం సత్యంను నియ మించినట్లు బిఆర్ఎస్ యూత్ మండల ఇన్చార్జి కంది కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు. పార్టీ బలోపేతంలో భాగంగా ఎమ్మెల్యే ఆదేశాలు, మండల పార్టీ నాయకుల సూచనల మేరకు సతీష్‌ను నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమం పథకాలను ప్రజలకు వివరించి చైతన్యవంతం చేస్తామన్నారు. అందరి సహకారంతో పార్టీ గెలుపుకు పాటుపడుతా మన్నారు. తనపై నమ్మకంతో బాధితలు అప్పగించడం పట్ల ఆయన ఎమ్మెల్యేతో పాటు మండల గ్రామ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మద్యం మత్తులో యువకుల హల్‌చల్

నర్సంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త

పట్టణంలోని రాంనగర్ ఎస్సీ కాలనీలో నలుగురు వ్యక్తులు ఓ మహిళపై దుర్భాషలాడి ఓ వ్యక్తిని కత్తులతో బెదిరించి దాడి చేసిన సంఘటనలో నలుగురి వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సిఐ రవికుమార్ తెలిపారు. రాంనగర్ ఎస్సీ కాలనీలో అఖిల్, హతిరామ్, రషీద్, హబీబ్ అనే నలుగురు వ్యక్తులు కిరాణంలోకి వెళ్లి గుట్కా కొనుగోలు చేసే క్రమంలో అనిత అనే మహిళను దుర్భషలాడుతుండగా ఇది గమణించిన నవీన్ అనే వ్యక్తి అడ్డుచెప్పబోయాడు. దీంతో ఆ వ్యక్తులు నవీన్‌పై కత్తులతో దాడి చేసి గాయపరిచారు. కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

# ఓట్ల కోసం నోట్లు పంచారు కానీ
# ప్రజల గురించి ఆలోచన చేయలే : పుట్ట మధు

-పవర్‌ప్లాంట్ కాటారంలో ఏర్పాటు చేస్తే బాగుపడేవాళ్లం కదా.. -జాతీయ నాయకుడు వస్తే జనాలు లేని దుస్థితి కాంగ్రెస్ పార్టీది -అభిమానం ప్రేమ అంటే మీలా నీరాజనం పలుకుతారు.. -ప్రజల కోసం పని చేస్తున్నానని ఆనాడు మీనుండి దూరం చేశారు -నోట్ల కోసం కండువాలు మార్చుకునేవాళ్లకు ప్రజలే జవాబు చెప్పాలే.. -అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత నాదే -బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్



**కాటారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

ఎన్నికలు వచ్చాయంటే ఓట్లకోసం కాంగ్రెసోళ్లు నోట్లు పంచిండ్లే కానీ ఏనాడు మన గురంచి ఆలోచన చేయలేదని మంథని బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. శనివారం కాటారం మండలకేంద్రంలో నిర్వహించిన బిఆర్‌ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో రెండు రోజుల ముందు ఊర్లకు వచ్చి డబ్బులతో ప్రజలను మభ్యసెట్టారని అన్నారు. అధికారం, పదవులు, కూర్చీలు మాత్రమే వాళ్లకు అవసరమని, ప్రజల కష్టాలు, కన్నీళ్లు అవసరం లేదన్నారు. అనేక ఏండ్లుగా ఈప్రాంత ప్రజల ఓట్లతో గెలిచి అమెరికాకు పోయి ఆస్తులు కూడబెట్టుకున్నారే కానీ ఏనాడు మన ఆకలి తీర్చాలనే ఆలోచన చేయలేదన్నారు. అమెరికా ఇతర దేశాల్లో సాఫ్ట్‌వేర్ కంపెనీలు పెట్టిన ఆకుటుంబం ఈప్రాంతానికి చెందిన ఏఒక్క బిడ్డకు ఉద్యోగం, ఉపాధి కల్పించలేదన్నారు. అంతేగాకుండా కాటారం మండలానికి పవర్‌ప్లాంట్ మంజూరైతే చెల్పూర్‌కు అమ్ముకున్నారే తప్పా ఇక్కడ ఏర్పాటు చేయాలని పోరాటం చేయలేదన్నారు. పవర్ ప్లాంట్‌కు మనకాడి నుంచు నీళ్లు, బొగ్గు పోతుందని, ఇక్కడే ఏర్పాటు చేయాలని కొట్లాడితే మన బిడ్డలు బాగుపడేవాళ్లు కదా అని ఆయన అన్నారు. ఇలాంటి విషయాలపై ఆలోచన చేసి చర్చించాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. కేవలం ఓట్ల కోసమే ఆకుటుంబం పరితపిస్తుందని, దేశంలో రాష్ట్రంలో అనేక ఏండ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం లేదన్నారు. ఇటీవలి కాలంలో కాటారం ప్రధాన చౌరస్తాకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు వస్తే పట్టుమని ఆరువేల మంది కూడా రాలేదని ఆయన ఎద్దేవా చేశారు. తాను ఇప్పటికి ఒకసారి కాటారంలో మీటింగ్ పెడితే పదివేల మంది వచ్చారని, మళ్లీ ఇప్పుడు వేలలో వచ్చి తమ అభిమానం చాటుకున్నారని అన్నారు. అంటే ఎవరు ప్రజలను ప్రేమిస్తారో ఎవరు నాయకుడిని అభిమానిస్తారో అర్థం అవుతుందని అన్నారు. అభిమానం ప్రేమ ఆదరించే వాళ్లే మీలా నీరాజనాలు పలుకుతారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

సొంతూరిని అభివృద్ధి చేయనోళ్లు మనకేం చేస్తారని జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ అన్నారు. అనేక ఏండ్లు ఈప్రాంత ప్రజల ఓట్లతో అధికారం చేపట్టి అనేక పదవులు పొందిన కాంగ్రెస్ నాయకులు తమ సొంతూరినే అభివృద్ధి చేయలేదని, అలాంటి వాళ్లు మనకేం చేస్తారని ఎద్దేవా చేశారు. కాటారం మండలాన్ని సొంత మండలంగా చెప్పుకునే కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్‌బబాు మండలకేంద్రంలో బస్టాండన కటినంటచలేని దుస్థితిలో ఉన్నాడని విమర్శించారు. కాటారంతో పాటు తన స్వంత గ్రామమైన ధన్వాడలో కూడా అభివృద్ధి చేయలేదన్నారు. తొమ్మిదేండ్ల బిఆర్‌ఎస్ ప్రభుత్వ పరిపాలన, సిఎం కేసిఆర్ నాయకత్వంలో మఅలు చేసే పథకాలు చేరని ఇండ్లు లేవని, అలాగే బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ సేవలు అందని గడపలేదన్నారు. ప్రతి ఇంటికి ఏదో రూపకంగా మధన్న సేవలు అందాయని వివరించారు. మన కష్టాలుకన్నీళ్లు తుడిచే నాయకుడికి అండగా నిలువాల్సిన బాధ్యత అందరిపై ఉందని, పుట్ట మధన్నను భారీ మెజార్టీతో గెలిపించేలా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కర్రు నాగయ్య, రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, కాటారం సర్పంచ్ తోట రాధమ్మ, బిఆర్‌ఎస్ పార్టీ మంథని డివిజన్ నాయకులు భూపెల్లి రాజు, రేగులగూడెం, దామెరకుంట ఎంపిటీసీలు బండం రాజమణి, బాసాని రవి, సింగిల్‌విండో డైరెక్టర్ మారుపాక రాజేశ్వరి, కాటారం సబ్‌డివిజన్ మహిళా ప్రధాన కార్యదర్శి, కాటారం మండల మహిళా అధ్యక్షురాలు రత్న సౌజన్య రెడ్డి, దబ్బెట రాజేష్, తుల్సెగారి శంకరయ్య, కుడుదుల రాజబాపు, తైనేని సతీష్, పంతకాని సడవలి, గట్టు రమేష్, కుమ్మరి అశోక్, బిఆర్‌ఎస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తపాలా సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

**-పోస్టల్ ఇన్స్‌పెక్టర్ సయ్యద్ అజారుద్దీన్**

**మహాముత్తారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

తపాలా సేవలను గ్రామంలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మంథని సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్‌పెక్టర్ సయ్యద్ అజారుద్దీన్ తెలిపారు. శనివారం మహాముత్తారం బ్రాంచ్ పోస్టాఫీస్ పరిధిలో డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా మండలకేంద్రంలో పోస్టల్ సేవలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పోస్టల్ ఇన్స్‌పెక్టర్ సయ్యద్ అజారుద్దీన్ పాల్గొని మాట్లాడారు. తపాల శాఖ సేవలు మారుమూల ప్రాంతాలకు సైతం అందేలా కేంద్రప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రికవరింగ్ డిపాజిట్, సేవింగ్స్ కాతా, టర్మ్ డిపాజిట్, అటల్ ఫెన్షన్ యోజన, పిపిఎఫ్, సుకన్య యోజన, రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, పియంఎస్‌బివై, పియం జేజేబివై లాంటి తదితర పథకాల ద్వారా పొదుపు, భీమా చేసుకోవచ్చని అవగాహన కల్పించారు. రూ.396లేదా 399చెల్లిస్తే రూ.10లక్షల ప్రమాద భీమా లబిస్తుందని, రైతుబంధు, పియం కిసాన్ డబ్బులు కూడా పోస్టాఫీస్ ద్వారా పొందవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మందల లత-రాజిరెడ్డి, యంపిటీసీ సురేష్, యంఓ రాజు, బిపియం సురేష్ రెడ్డి, తపాల సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు అమరుల సేవలు చిరస్మరణీయం...

**-మహాముత్తారం(అడవిముత్తారం) ఎస్‌ఐ సుధాకర్ దాసరి**



**మహాముత్తారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

పోలీసుల అమరుల సేవలు చిరస్మరణీయం అని మహాముత్తారం(అడవిముత్తారం) ఎస్‌ఐ సుధాకర్ దాసరి అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన రక్తదాన శిభిరంలో మహాముత్తారం ఎస్‌ఐ సుధాకర్ దాసరి పాల్గొని రక్తదానం చేశారు. ఈసందర్భంగా వారి సేవలకు గాను పలువురు కృతజ్ఞతలు తెలియేశారు. ఈసందర్భంగా ఎస్‌ఐ సుధాకర్ మాట్లాడుతూ..విధి నిర్వహణలో అలుపెరుగని కృషి చేసి అసువులు భాసిన పోలీసుల సేవలు చిరస్మరణీయమని అన్నారు. వారిని ప్రతి ఏటా సంస్మరణ వారోత్స వాల నేపథ్యంలో తలుచుకొని గుర్తు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## మహాముత్తారంలో మేరి మట్టి మేర దేశ్



**మహాముత్తారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలంలో మేరి మట్టి మేర దేశ్ కార్యక్రమంలో భాగంగా శనివారం మహాముత్తారం మండలంలోని 24గ్రామ పంచాయతీల నుండి మట్టిని సేకరించి కల్మషంలో వేసి ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులుకి అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




## అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం..

-ఆలయంలో ఆరు గ్యారంటీ పథకాలపై ప్రత్యేక పూజలు

-గ్రామాల్లో గ్యారంటీ పథకాలపై ప్రజలకు విస్తృత ప్రచారం



**కాటారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

అన్ని వర్గాల అభివృద్ధి ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. శనివారం కాటారం మండలకేంద్రంలోని గారేపల్లిలో గల హనుమాన్ దేవాలయంతో పాటు సబ్‌స్టేషన్‌పల్లి పుట్ట మల్లన్న ఆలయంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాల కార్డుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలోని పుద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో గ్యారంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలన్ని అమలు చేస్తుందని చెప్పారు. ఈకార్యక్రమంలో కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, కొత్తపల్లి సర్పంచ్ అజ్మీర రఘురాం, రాష్ట్ర మహిళా కార్యదర్శి అంగోతు సుగుణ, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎలుబాక సుజాత, కుంభం స్వప్న, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, కొట్టె ప్రభాకర్, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, ఓంసింగ్, ఆత్మకూరి కుమార్, చీర్ల తిరుపతి రెడ్డి, మాచర్ల రాజు, కుమ్మరి రమేష్, గుమ్మళ్లపల్లి, ఆదివారంపేట మాజీ సర్పంచ్‌లు లక్ష్మీ, తిరుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా చీమల రాజు

**కాటారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాటారం మండల కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా చీమల రాజును నియమిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి శనివారం తెలిపారు. ఈసందర్భంగా చీమల రాజు మాట్లాడుతూ..తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, కొట్టె ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ అంగోతు సుగుణ, శంకరాంపల్లి సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, సింగిల్ విండో డైరెక్టర్ చీమల సత్యం, డిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎలుబాక సుజాత, కుంభం స్వప్న, గుమ్మళ్లపల్లి మాజీ సర్పంచ్ తాళ్ల లక్ష్మీ, నాయకులు బీసుల నర్సయ్య, పసుల మొగిలి, మంత్రి నరేష్, మాచర్ల రాజు, మంత్రి మధు, ఓంసింగ్, రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో గులాబి జెండా ఎగురవేస్తాం

## - ఓటమి భయంతోనే రాజేందర్‌రెడ్డి విమర్శలు

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

హనుమకొండ బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం పార్టీ ముఖ్యుల మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్ధన్‌గౌడ్ హాజరై మాట్లాడుతూ ప్రతి సార్వత్రిక ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకుడు రాజేందర్‌రెడ్డి అమ్ముడు పోయాడంటూ ప్రత్యక్షంగా కాంగ్రెస్ ద్వితీయ శ్రేణి నాయకులు ఆరోపణలు చేస్తుంటే ఆ ప్రచారం వినయ్‌భాస్కర్ చేస్తున్నట్లు ఆరోపణలు చేయడం పట్ల న్యాయం రాజేందర్‌రెడ్డికి ఆదిలోనే ఓటమి భయం పట్టుకొని నిరాదారమైన ఆరోపణలు చేస్తూ కుట్రలకు తెరతీస్తున్నారన్నారు. ప్రమాణాల పేరుతో రాజకీయాలు చేసే సాంప్రదాయం కానీ, ఇచ్చిన మాట తప్పే అలవాటు కాని వినయ్‌భాస్కర్‌కు లేదన్నారు. రాజేందర్‌రెడ్డి ఎవరికి ఎప్పుడు అమ్ముడు పోయారో



కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పత్రిక సమావేశంలో వెల్లడిస్తే వాటికి వినయ్‌భాస్కర్‌కి ఏమ్ సంబందమో నాయిని చెప్పాలన్నారు. ఉద్యమ సమయంలో ఉద్యమ కారులపైన అనుచిత ప్రవర్తన చేయడంలో ప్రజలు నిన్ను ద్వేషిస్తున్నారన్నారు. ఎలక్షన్ అప్పుడు నిందలు వేయడం పరిపాటిగా మారిందని ప్రజలు ఎప్పటికప్పుడు వాటిని గమణిస్తున్నారని అన్నారు. భద్రకాళి అమ్మవారి ఆశీర్వాదం వినయ్‌భాస్కర్‌కు ఎల్లప్పుడు ఉంటుంది. కాబట్టే నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఐదవ సారి కూడా ఎమ్మెల్యేగా గెలవబోతున్నారన్నారు. నీవు నీచకపు రాజకీయం అబద్ధపు మాటలను మాట్లాడే నీలంటి వాళ్ల అమ్మవారి ఆలయంలోకి వెళ్లే అర్హత లేదన్నారు. నీవు నికాసైన నాయకుడివి అయితే 20 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీకి టికెట్ ఎందుకు ఇవ్వడం లేదన్నారు. ఆ పార్టీలోకి నిన్న మొన్న వచ్చిన వారు టికెట్ తెచ్చుకుంటే 20 ఏళ్ల టైం ఎందుకు పట్టిందో నియోజకవర్గ ప్రజలందరికి తెలుసన్నారు. ఎన్నికల్లో బడుగు బలహీణ వర్గాల ముద్దుబిడ్డను దాస్యం వినయ్‌భాస్కర్ అత్యధిక మెజార్టీతో గెలుస్తాని ధీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, చెన్నం మదు, సోద కిరణ్, చీకటి శారద ఆనంద్,గుంటి రజిత శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు ఉడుతల సారంగపాణి, దేవేందర్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అదిష్టానంపై జంగా రాఘవరెడ్డి హాట్ కామెంట్స్

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

కాంగ్రెస్ అదిష్టానం టిక్కెట్ల కేటాయింపుల విషయంలో అవకతవకలు చేశారంటూ జంగా రాఘవరెడ్డి హాట్ హాట్ కామెంట్స్ చేశారు. శుక్రవారం ఆయన నియోజకవర్గ ప్రజలతో మాట్లాడుతూ ఎన్నికల యుద్దానికి నేను సిద్దంగా ఉన్నా ప్రజలు నన్ను గెలిపియ్యడానికి సిద్దంగా ఉన్నారన్నారు. కొత్తగా వచ్చిన రేవూరికి, నాగ రాజుకు, యశశ్వినికి టిక్కెట్ ఇచ్చారు. నాకు మాత్రం ఇవ్వలేదన్నారు. పార్టీ మీట్స్‌కు కోట్ల రూపాయలు ఖర్చు చేశానన్నారు. దేశం, రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉంది. నాయిని రాజేందర్‌రెడ్డి ఒక బ్రోకర్ అసమర్థుడన్నారు. కేయూ భూములు అమ్ముకున్న నాయినికి టికెట్ ఇచ్చారన్నారు. ఏ



సర్వే ప్రకారం కొమట్టిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి టిక్కెట్ ఇచ్చారన్నారు. కాంగ్రెస్‌కు ఓటెయ్యడానికి ప్రజలు సిద్దంగా ఉన్నా నాయకులు సిద్దంగా లేరన్నారు. నాపై కుట్ర చేసి ఒక అసమర్థునికి టికెట్ ఇచ్చారన్నారు. స్వలాభం కోసం పార్టీని నాశనం చేయొద్దన్నారు. కాంగ్రెస్‌ను మోసం చేయలేదని, ప్రల్ని మోసం చేయలేదని భద్రకాళి అమ్మవారి మీద నేను ప్రమాణం చేస్తా... నాయిని సిద్దమా అన్నారు. నా కార్యకర్తల సూచనల మేరకు నిర్ణయం తీసుకుంటా అన్నారు. ఆరు నియోజకవర్గాల్లో నా అభ్యర్థులు ఉంటాం న్నారు. అవసరమైతే ఏదో ఒక పార్టీ మద్దతు తీసుకుంటా అన్నారు. వరంగల్ పశ్చిమలో వినియ్‌భాస్కర్‌కు నాకే పోటీ అన్నారు. త్వరలో నా భవిష్యత్తు కార్యచరణను ప్రకటిస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళా నాయకులు జంగా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీసీ ముఖ్యమంత్రి ప్రకటించిన బీజేపీకి కృతజ్ఞతలు



ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 28 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోతున్న ఎన్నికలలో బీజేపీకి అవకాశం ఇస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించడాన్ని బీసీ జాక్ స్వాగతిస్తుందని డాక్టర్ తిరునారి శేషు తెలియచేశారు. బీసీకి ముఖ్యమంత్రిగా అవకాశం కల్పిస్తామని ప్రకటించినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీకి లేఖ ద్వారా కృతజ్ఞతలు తెలియచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 16మంది ముఖ్యమంత్రులుగా పనిచేసినా ఒక్కసారికూడా బీసీకి ముఖ్యమంత్రిగా అవకాశం దక్కలేదని, అలాగే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత జరిగిన రెండు శాసనసభ ఎన్నికలలో కూడా బీసీలకు అధికారంలో సరైన ప్రాతినిథ్యం దక్కలేదని అభిప్రాయం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో జరగబోతున్న ఎన్నికలలో బీఆర్ఎస్ బీసీలకు 22స్థానాలను, కాంగ్రెస్ కేవలం 20స్థానాలను కేటాయిస్తే బీజేపీ 40కిపైగా స్థానాలను కేటాయిస్తామని హామీ ఇవ్వడాన్ని కూడా స్వాగతిస్తున్నామన్నారు. బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు దేశవ్యాప్తంగా కులగణన కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ విషయంలో కూడా సానుకూలమైన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో చిన్నాల యశ్వంత్ యాదవ్, వినయ్‌చారి, రమేష్ పాల్గొన్నారు.

## మైక్రో బయాలజీలో హరికాదేవికి డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 28 ప్రభాతవార్త :**

కేయూ మైక్రో బయాలజీ విభాగ పరిశోధకురాలు మనుబోలు హరికాదేవికి విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ హరికా దేవి బయో ఇథనాల్ ప్రొడక్షన్ ఫ్రమ్ అగ్రికల్చర్ వేస్ట్ యూసింగ్, ఐసోలేటెడ్ ఫంగల్ స్పేసిస్ అనే అంశంపై విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ శ్రీనివాస్ ముంజం పర్యవేక్షణలో పూర్తిచేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందుకు చెందిన డాక్టర్ మనుబోలు హరికాదేవిని పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

### - ట్రైని కలెక్టర్ శ్రద్ధశుక్లా

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ట్రైనీ కలెక్టర్ శ్రద్ద శుక్లా అన్నారు. శనివారం హన్మకొండ ఏకశిల పార్కు నుండి హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు అంగన్వాడీ టీచర్లు మెప్మా, మున్సిపల్ సిబ్బందితో ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రైని కలెక్టర్ శ్రద్ద శుక్లా ముఖ్య అతిథిగా హాజరై ఓటరు ప్రతిజ్ఞ చేపించి పచ్చ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రైని కలెక్టర్ శ్రద్ద శుక్లా మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్క పౌరుడు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ప్రస్తుతం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవచ్చునని తెలంగాణ రాష్ట్రంలో రాభోయే 8 నెలల్లో నాలుగు సార్లు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం వస్తుందని ఓటు వేయడాన్ని ఒక బాధ్యతగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలు మీ ఇంటికి కేవలం రెండు కిలో మీటర్ల దూరంలో ఉంటాయని వికలాంగులు వృద్దులు ఓటు వేసేందుకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మాపీడీ భద్రునాయక్, ఇండ్రస్టీయల్ జనరల్ మేనేజర్ హరిప్రసాద్, మెప్మాడీఎంసి రజితరాణి, మెప్మా ఏడిఎంసి వెంకట్‌రెడ్డి, సీవోలు శ్రీనివాస్, నాగరాజు, శ్రీలత, స్వాతి, సునిల్, ఆర్‌పిలు పలు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుడి నిర్లక్ష్యం.. బాలుడు బలి..!

### వైద్యుడ నిర్లక్ష్యం వల్లే మృతి చెందాడని కుటుంబ సభ్యుల రోధన

**పరకాల, అక్టోబర్ 28, ప్రభాతవార్త**






వైద్యో నారాయణ హరి అంటారు మన పూర్వికులు దీని అర్థం వైద్యం చేసేవారు దేవుడితో సమానం అని... కానీ ఇక్కడ వైద్యులు మాత్రం ప్రాణం విలువ తెలియకుండా ప్రవర్తిస్తున్నారు. పుట్టిన ఐదు సంవత్సరాలకే కాటికి పంపించారు. వైద్యుడి నిర్లక్ష్యం వల్లే బాలుడు చనిపోయాడంటూ ఆ కుటుంబం అంతా ఆసుపత్రి ముందు రోధిస్తుంటే చూసిన వారు కన్నీటి పర్యాంతమయ్యారు. పరకాల పట్టణంలో శనివారం జరిగిన ఈ సంఘటన స్థానికులకు కలిచివేసింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రేపాకకు చెందిన బోగి సురేష్ లాస్య కుమారుడు(5) జ్వరంతో గురువారం రాత్రి పరకాల పట్టనంలోని లిటిల్ స్టార్ ఆసుపత్రికి వచ్చారు. శుక్రవారం అనారోగ్యంతో ఉన్న బాబాకి శనివారం ఆకస్మాత్తుగా కడుపు నొప్పి రావడంతో అక్కడ ఉన్న నర్సులకు సమాచారం అందించారు. ఆసుపత్రి వైద్యుడు రాకపోవడంతో బాలుని ఆరోగ్యం విషమించింది. అనంతరం వైద్యుడు వచ్చి హన్మకొండకు రిఫర్ చేశారు. ఇక్కడి నుండి బయలుదేరి వెళ్లగా మార్గమధ్యలోనే బాలుడు మృతిచెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న బాలుడు వైద్యం వికటించడం మృతి చెందాడంటూ బాధిత కుటుబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇవ్వకూడదని మందులు బాలునికి ఇవ్వడమే మరణానికి ఇవ్వడమే కారణమంటూ తమకున్యాయం చేయలంటూ ఆందోళన వ్యక్తం చేశారు.

**మధ్యవర్తిత్వంతో కుదిరిన ఒప్పందం....**

బాలుడి మృతి పట్ల బాధిత కుటుంబ సభ్యులతో ఆసుపత్రి యజమాన్యం బేరసారాలు చేసింది. తమ తప్పిదం వల్లే బాలుడు మృతి చెందాడని, అందుకే ఆసుపత్రి నిర్వాహకులు బాధ్యత వహిస్తూ ఈ రాజీ భేరాన్ని కుదుర్చుకున్నట్లు తెలిసింది.

## వాణిజ్య వ్యాపార సంస్థలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తుంది

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**



వాణిజ్య వ్యాపార సంస్థలకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుందని కాజీపేట షాపింగ్‌మాల్స్‌లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ ప్రచారం చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మూకుమ్మడిగా వాగ్దానం చేసి వినయ్‌భాస్కర్‌కి హామి ఇచ్చిన ఖాజీపేట ఆల్ ట్రేడ్స్ అసోసియేషన్ తదనంతరం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ తమ సంపూర్ణ మద్దతు ప్రకటించినందుకు ఆల్‌ట్రేడ్స్ అసోసియేష్స్, కిరాణం షాపు అసోసియేషన్స్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్‌ట్రేడర్స్ అసోసియేషన్స్ కిరాణం, జనరల్ అసోసియేషన్ అధ్యక్షులు వేణిశెట్టి రగు, కిరాణం అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఎలుగూరి వేణుగోపాల్, కోశాధికారి మహేందర్, వ్యాపారస్తులు, పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

పరకాల, అక్టోబర్ 28, ప్రభాతవార్త

మృతుల కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని పరకాల తాజా, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి భరోసాను ఇచ్చారు. ఇటీవల, రోడ్లు ప్రమాదంలో అనారోగ్యంతో మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న ధర్మారెడ్డి వేరువేరుగా మృతుల కుటుంబాలను పరామర్శించారు. శనివారం పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన మాడ సౌమ్యశ్రీ, బండారి రాజమ్మ, కానుగుల సరోజన కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. చిత్రపటాలకు వేరువేరుగా పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. వీరి మృతి వారి కుటుంబాలకు తీరని లోటని వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాధించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మాయమాటలు ఇక ప్రజలు నమ్మరు

**-మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**నర్సంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

రాష్ట్రంలో టిఆర్ఎస్ నాయకుల మాటలు, మోసపూరిత పెద్ది మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఏఐసిసి సభ్యులు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని లక్నెపెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్నెపెల్లితో పాటు గురిజాల, రామారం, రంగంపల్లి, గ్రామాలకు చెందిన పలువురు కార్యకర్తలు, బిజెపి, టిఆర్ఎస్ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం మాధవరెడ్డి మాట్లాడుతూ తొమ్మిదిన్నర ఏండ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసుకుంటూ పాలనను సాగించిందన్నారు. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తానని చెప్పిన కేసిఆర్ అప్పుల తెలంగాణగా మార్చాడన్నారు. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించిన నాడు 20వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉంటే ఇప్పుడు ఐదున్నర వేల కోట్ల అప్పును చేసి ప్రజలపై భారాన్ని మోపాడన్నారు. మిషన్ భగీరథ కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్లు దండుకొని రాభోయే ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బులు ఎగజల్లి అడ్డదారిన అధికారంలోకి రావాలని చూస్తున్నాడన్నారు. స్థానిక ఎమెమ్మల్య పెద్ది సుదర్శన్‌రెడ్డి కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనాలు, కుల సంఘాల ఆత్మీయ భవనాల నిర్మాణం పేరుతో మోసం చేసి ఓట్లు వేయించుకొని ఇప్పుడు ఆయనను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు కచ్చితంగా అమలు చేస్తారని ఇందిరమ్మ రాజ్యంతోనే పేద ప్రజల్లో వెలుగులు నిండుతాయన్నారు. రాభోయే రోజుల్లో ఎలాంటి అపోహలకు గురికాకుండా నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని



గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండెం రామానందర్, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ పలాయి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నర్సంపేట మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్‌నాయక్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్, గ్రామ పార్టీ అధ్యక్షులు అశోక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మోసపూరిత వాగ్ధానాలు చేయడమే బిఆర్ఎస్ లక్ష్యం

**-గుండాల మధన్ కుమార్**

**నల్లబెల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

రాష్ట్రంలో మరోమారు అధికారంలోకి రావడం కోసం మోసపూరిత వాగ్ధానాలు చేయడమే టిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని ఇలాంటి మోసపూరిత ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దింపి తిప్పి కొట్టాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ గుండాల మదన్ కుమార్ పేర్కొన్నారు.ఆ పార్టీ బహుజన చైతన్య యాత్రలో భాగంగా మండలంలోని రుద్రగూడెం గ్రామంలో ద్విచక్ర వాహన ర్యాలీని గుండాల మదన్ కుమార్ ప్రారంభించారు.మండలంలోని ఆయా గ్రామాలలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సంద ర్భంగా మదన్ కుమార్ మాట్లాడుతూ సాగునీటి సమస్యతో సతమతమవుతున్న రైతాంగమ్ పై కపట ప్రేమతో రామప్ప చెరువు నుండి రంగాయ చెరువును గోదావరి జలాలతో నింపిన నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తూములు కాలువలు మరమ్మత్తు చేయకపోవడం శోచనీయమన్నారు.వరి పంటతో పాటు తదితర పంటలు చేతికందే సమయంలో సాగునీరు అందక వ్యవసాయ పంటలు ఎండిపోతుంటే పట్టించుకునే నాధుడు కరువయ్యాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రైతు పక్షపాతి ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వం అన్ని సబ్సీడీలను ఎత్తివేసి రైతుబంధు పేరుతో ఎకరానికి ఇంత అని రైతు ఖాతాలో వేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేయడంతో పాటు కవులు రైతులను ఇబ్బందులకు గురి చేసిన మాట వాస్తవం కాదన్నారు.నిధులు నియామకాలు నీళ్ల కోసం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం తెచ్చుకుంటే అతి కాస్త కేసీఆర్ కుటుంబానికి లబ్ధి చేకూరేలా ఉందని ప్రజలు గమనిస్తున్నాం న్నారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత



కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడంతో పాటు యువత భవిష్యత్తు బాగుపడాలంటే అన్ని వర్గాలకు సమన్యాయం జరిగే విధంగా ఉండే బీఎస్పీ పార్టీని గెలిపించి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌ను ఆశీర్వదించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాసాని రమేష్, గజ్జి దయాకర్, బుర్రి సాగర్, హరీష్, రాములు, శ్రీకాంత్ తదితరులతో పాటు బీఎస్పీ నాయకులు కార్యకర్తలు సుమారు వందమంది బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా పసునూటి వెంకటేష్



**నర్సంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

నర్సంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షునిగా పసునూటి వెంకటేష్‌ను నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నియమించినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా పసునూటి వెంకటేష్ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి గెలుపు కోసం కష్టపడి పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల కాంగ్రెస్ వర్కిర్ ప్రెసిడెట్ తప్పెట రమేష్, చిన్న గురిజాల ఉపసర్పంచ్ రాగిరి కమలాకర్, బండారి చందర్, బాషబోయిన శ్రీను, పల్లాటి రమేష్, మాడిశెట్టి మొగిళి, మినుముల రాంబాబు, మిట్టపల్లి స్వామి, మిట్టపల్లి అనిల్, పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ నుండి ఈదునూరి వెంకన్న బహిష్కరణ

**నర్సంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

సిపిఎం పార్టీ నుండి నెక్కొండ పార్టీ మండల కార్యదర్శి ఈదునూరి వెంకన్నను పార్టీ నుండి బహిష్కరణ చేస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య ఒక ప్రకటణలో తెలిపారు. పార్టీ నిమయ నిబంధనలు ఉల్లంఘించి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నందున పార్టీ నుండి బహిష్కరిస్తున్నామని ఇక నుండి సిపిఎం పార్టీకి ఈదునూరి వెంకన్నకు ఎలాంటి సంబందం లేదని తెలియజేశారు.

## రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

-నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి



**నల్లబెల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ సభ్యుడు దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు.మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జంగిలి మోహన్‌మర్రి నాగరాజుల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి దొంతి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలకు నేరుగా అందలంటే కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని గమనించిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ గూటికి చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. రాభోయేది రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమేనని యువతకు ఉపాధి కల్పన రతులకు పండించిన పంటకు గిట్టుబాటు దరతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా పరిపాలన అందుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవడం తన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## లంబాడీల రాజ్యాధిక ఆవశ్యకత నర్సంపేట నుంచే మొదలు కావాలి

**- జాతీయ గిరిజన విద్యార్థి నేత వినోద్‌లోక్‌నాయక్**

**నర్సంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త**



నర్సంపేట నియోజకవర్గంలో నలబై ఐదు వేల అత్యధిక ఓటర్లు ఉన్న లంబాడీ సామాజిక వర్గం ఓటర్లు రాజ్యాధికారం దిశగా ఐక్యమత్యంతో అడుగులు వేయాలని జాతీయ గిరిజన విద్యార్థి నేత కాకతీయ యూనివర్సిటి తెలంగాణ ఉద్యమకారుడు వినోద్‌లోక్‌నాయక్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా నర్సంపేట మున్సిపల్ కార్యాలయంలో నర్సంపేట నియోజకవర్గ నేత ధరావత్ సుభాష్ నాయక్ ఆధ్వర్యలో జరిగిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ఆరు మండలాల్లో అత్యధిక జనా ఉన్నటువంటి లంబాడి తండాలను ఏకం చేస్తూ చైనత్యపరుస్తూ లంబాడీలంతా ఐక్యమత్యంతో ఉంటూ ఈ ఎన్నికల్లో అందరు కలిసి ఒకే దిశగా అడుగులు వేయాలని ఆయన పేర్కొన్నారు. కాన్సీరావు ఇచ్చినటువంటి పిలుపు ఓటు హమారా సీట్ తుమారా నై చలేగా నై చలేగా అనే నినాదంతో అత్యదిక జనాభా ఉన్నటువంటి నర్సంపేటలో త్వరలో ప్రకటించే గిరిజన నాయకత్వానికి అందరు లంబాడీ ప్రజలు ఉమ్మడిగా మద్దతునిస్తూ బహుజన వదాన్ని బలపర్చాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడి ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు యాకస్వామి, దారవత్ సుభాష్ నాయక్, జాతీయ గిరిజన నాయకులు కళ్యాణ్‌నాయక్, ప్రశాంత్‌నాయక్, రాజేష్‌నాయక్, గౌతమ్‌నాయక్, వివేక్‌నాయక్ రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ

**చెన్నారావుపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త**



మండలంలోని జల్లి గ్రామంలో బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు బియ్యం పంపిణీ చేశారు.గ్రామానికి చెందిన ఒరుగంటి సార య్య ఇటీవల మరణించగా ఆయన స్వగృహానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని గ్రామ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు అందించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాలు నాయక్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, మాజీ ఎంపిటిసి బిళ్ళ ఇంద్రసేన రెడ్డి, అంబాల రవి, జక్క వెంకన్న, గాదె కర్ణయ్య, ఇరుపుల శ్రీను, కొర్ర భద్రు, కిషన్, వీర భద్రు, స్వామి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్,బిజెపిల నుండి కాంగ్రెస్‌లో చేరిక

**చెన్నారావుపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

మండలంలోని అక్కల్చడ కట్టయ్యపల్లెలో 11 కుటుంబాలు బిఆర్ఎస్,బిజెపి పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో గ్రామ కాంగ్రెస్,మండల ప్రధాన కార్యదర్శి బొంత సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా వారికి దొంతి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో బొంత కుమారస్వామి, సూర కుమారస్వామి, తిరుపతి, బొంత అనిల్, బొంత రాజు, పాపారావు, జిడ్డి రమేష్, ప్రశాంత్, చింతల సతీష్, బన్ను శ్రీకాంత్‌లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు, మండల కమిటీ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## బిఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి గెలుపు కోసం పూజలు

**కేసిఆర్ పథకాలే నాగజ్యోతిని గెలిపిస్తాయి**

**మేడారం ట్రస్టు బోర్డు డైరెక్టర్ తండ రమేష్**

**లక్ష్మీదేవిపేట గ్రామ సర్పంచ్ గట్టు కుమార స్వామి**



**వెంకటాపూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేటలో బిఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలువాలని కోరుతూ గ్రామంలోని బొడ్రాయి వద్ద గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మేడారం ట్రస్టు బోర్డు డైరెక్టర్ తండ రమేష్, గ్రామ సర్పంచ్ గట్టు కుమార స్వామిలు మాట్లాడుతూ ములుగు బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ చేసిన అభివృద్ధితో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉన్నారని అన్నారు. ములుగు జిల్లాలో జిల్లా తో పాటు ఏటూరునాగారం డివిజన్ ఏర్పాటు, మల్లంపల్లి మండలం ప్రకటన చేసి కేసిఆర్ ములుగు జిల్లా ప్రజల ఆకాంక్షను తీర్చారు. రైతులకు, అన్ని కులాలు, మతాలతో పాటు అన్ని వర్గాల ప్రజల సమగ్రాభివృద్ధికి కేసిఆర్ ప్రభుత్వం పాటుపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వీరగాని సాంబయ్య, అంతటి రాము, ముడిగె రాజ్ కుమార్, చంద్రగిరి రాజయ్య, గోండ సారంగపాణి, అంతటి మొగిలి, చెవుల మల్లేశం, ఎంబటి సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు పెద్దపీట

- -ప్రజల నోట గెలుపు బాట
- -మేడారం ఏరియాలో ప్రజలు బ్రహ్మరథం పట్టిన వైనం
- -ఏ రోజు పేదలను కాంగ్రెస్ పార్టీ మరువలేదు
- -రాబోయే ఎన్నికల్లోను కాంగ్రెస్‌ను చేరదీయాలి
- -కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క



**మేడారం, ప్రభాతవార్త ::** కాంగ్రెస్ పార్టీ మాత్రం పేదలకు పెద్ద పీట వేసిందని, ఎన్నడూ కూడా ప్రజలను మర్చిపోలేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మేడారం పరిధిలోని నార్లాపురం, వెంగళాపురం, కాల్వపెల్లి ఏరియాలలో పర్యటించారు. పలు గ్రామాలలోని యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నార్లాపురంలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ప్రజలు ఎక్కడికి వెళ్ళినా ఆత్మీయంగా పలకరించడం ఆనవాయితీగా మారిందన్నారు. ప్రజాసమస్యలను అధి కారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందన్నారు. ములుగు ఎమ్మెల్యేగా తాను ఏ గ్రామాన్ని సందర్శించినా సమస్యలను నా దృష్టికి తెచ్చేదన్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారుల ద్వారా పరిష్కరించేందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ రోజు కూడా ప్రజలను మరిచి పోలేదన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కూడా ప్రజలను మరువకుండా అభివృద్ధికి దోహదపడ్డామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్, మాజీ మండల ప్రెసిడెంట్ అనంతరెడ్డి, జిల్లా సీనియర్ నాయకుడు లచ్చుపటేల్, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్, ముక్క దుర్గయ్య, కూసల దుర్గయ్య, పులి సంపత్‌గౌడ్, తాండాల శ్రీనివాస్, తోలెం కృష్ణ, పాల్గొన్నారు.

# పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోకి

**కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి భారీగా వలసలు**

**కేసిఆర్ పథకాలే బడే నాగజ్యోతిని గెలిపిస్తాయి**

**ములుగు అభివృద్ధి కి సీతక్క చేసింది ఏమీలేదు**

**తెలంగాణ రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి**



**ములుగు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** ములుగు నియోజకవర్గంలో కేసిఆర్ పథకాలకు ఆకర్షితులై పలువురు కాంగ్రెస్, బిజెపి ల నుండి బిఆర్ఎస్ పార్టీ లోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయని తెలంగాణ రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి అన్నారు. అందులో భాగంగా ములుగు పట్టణంలో కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ అనుమల సురేష్, శిరీష ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన యువ నాయకులు కొనుకటి రవీందర్, పోశాని సాయి, బుద్దుల నవీన్, బుద్దుల ప్రవీణ్, చాగంటి మల్లేష్, బానోతు స్వామి, తప్పిడి శివ, షేక్ పాషా, బజ్జల ఓదెలు, యాదండ్ల కుమార్, మ్రరికుక్కల రాజు, సోల తరుణ్, గుగులోత్ శివ, వెనకొల్లు సుధాకర్, అంబాల రాజు లు బిఆర్ఎస్‌లో చేరగా, వారికి సతీష్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ సంక్షేమం, సుభిక్ష పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు వారు తెలిపారు. పేదింటి బిడ్డ, ప్రజా సేవను వారసత్వంగా అందుకున్న పోరాట యోధుడి కూతురు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలుపే లక్ష్యంగా తామంతా పనిచేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సీతక్క నియోజకవర్గానికి చెసింది ఏమీ లేదని వారన్నారు. తెలంగాణ రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి మాట్లాడుతూ ములుగులో బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు ఖరారు అయిపోయిందని ఆయన అన్నారు. సీతక్క ఫేక్ సహాయ కార్యక్రమాలు, పబ్లిసిటీ స్టంట్లు ప్రజలందరికీ తెలిసిపోయాయని, రీల్ స్టార్ అనే విషయాన్ని ప్రజలు గుర్తించారని, అందుకే ప్రస్తుతం నియోజకవర్గ ప్రజలు మరీ ముఖ్యంగా కాంగ్రెస్ క్యాడర్ కూడా బై బై సీతక్క, వెల్కం జ్యోతక్క అంటూ నినదిస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం బాగుండాలని కోరుకునే పార్టీ బిఆర్ఎస్ ఒక్కటేనని, ములుగులో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలుసుకున్నారని అందుకే రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు పెద్ద ఎత్తున గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరింత మంది కాంగ్రెస్ నాయకులు, ఇతర పార్టీలకు చెందిన నాయకులు స్వచ ్ఛందంగా బిఆర్ఎస్‌లో చేరబోతున్నారని సతీష్ రెడ్డి వివరించారు. ములుగు ప్రాంతం కేసిఆర్‌తోనే అభివృద్ధి చెందిందని, గతంలో లేని అభివృద్ధి ప్రస్తుతం కళ్ల ముందే కనిపిస్తుందని అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సతీష్ రెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ములుగు పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, సీనియర్ నాయకులు కాకి పురుషోత్తం, మేరుగు సంతోష్, గజ్జి నగేష్, అరుణ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి సిఎం కేసిఆర్ పెద్ద పీట

**పేదింటి బిడ్డ నాగజ్యోతిని గెలిపించాలి**

**బడే నాగజ్యోతికి బంజారాల బ్రహ్మరథం**

**బంజారా ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఇంచార్జీ సాంబారి సమ్మారావు, మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్**



**వెంకటాపూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజల సంక్షేమానికి సిఎం కేసిఆర్ పెద్దపీట వేశాడని, రాష్ట్రం అభివృద్ధికి కేసిఆర్ చేస్తున్న కృషి అమోఘమని మూడు మండలాల ఎన్నికల ఇంచార్జీ సాంబారి సమ్మారావు అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో బంజార ఆత్మీయ సమ్మేళనం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశానికి మూడు మండలాల ఎన్నికల ఇంచార్జీ సాంబారి సమ్మారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సాగు నీరు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు త్రాగా నీరు, సంక్షేమ రంగాలను సమానంగా అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసిఆర్‌కు దక్కుతుందని, పాత పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాలను మేనిఫెస్టోలో ప్రకటించారని అన్నారు. సిఎం కేసిఆర్ ములుగు సంక్షేమ పథకాల లబ్దిదారులంతా బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలని, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మూడు గంటల కరంటు ఇస్తామన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కావాలా, 24 గంటల ఉచిత కరంటు ఇచ్చి ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించే కేసిఆర్ ప్రభుత్వం కావాలా అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చందూలాల్ తనయుడు అజ్మీర ధరం సింగ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పూమా నాయక్, రిటైర్డు మున్సిపల్ కమీషనర్ భూక్య దేవ్ సింగ్, నాయకులు హర్జీ నాయక్, మల్క రమేష్, కూరేళ్ల రామాచారి, బుర్ర సమ్మయ్య గౌడ్, మూడు వీరేష్, మూడు తిరుపతి, చంటి భద్రయ్య, మందల శ్రీధర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, బంజార నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు..!

**-భక్తులకు అనుకూలంగా విడిది గృహాల్లో వసతులు**

**-పనులను పరిశీలించిన డీపీవో వెంకయ్య**



**తాడ్వాయి, ప్రభాతవార్త :** మేడారంలోని పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేస్తున్నారు. రోజురోజుకు భక్తుల సందర్శన పెరుగుతుంది. దీంతో చెట్ల కింద గాను, విడిది గృహాల్లోను భక్తులు వంటలు చేసుకుని విడిచి వెళ్ళిన వ్యర్థపదార్థాలు ఇస్తరాకులు చెత్తాచెదారాన్ని లేకుండా గ్రామపంచాయతీ కూలీలు తొలగిస్తున్నారు. గద్దెల చుట్టూ జంపన్నవాగు నుండి రెడ్డిగూడెం వైపు వెళ్ళే రోడ్డు దాక ఈ పనులు చేస్తున్నారు. సర్పంచ్ చిడెం బాబు, కార్యదర్శి సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో పనులు సాగుతున్నాయి. మహాజాతర ఇంకా రెండు నెలలే మిగిలింది. ఈ సారి మాత్రం డీపీవో వెంకయ్య ముందస్తుగానే పనులు చేపించడం హర్షం వ్యక్తం చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేయించడం చాలా బాగుందని భక్తులు అంటున్నారు. జాతర దగ్గర పడడంతో పొరుగు రాష్ట్రాల నుండి వాహనాల ద్వారా వేలాది మంది భక్తులు తరలి వస్తున్నారు. అమ్మవార్ల దర్శనం అనంతరం వంటలు చేసుకునేందుకు విడిది గృహాలలో ఉండి మరుసటి రోజు తిరుగు ప్రయాణం చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే సహించేది లేదు

**రైతుల వ్యతిరేకి బిఆర్ఎస్ పార్టీనే**

**రైతుల సంక్షేమానికి పాటుపడింది కాంగ్రెస్**

**మండల పార్టీ అధ్యక్షులు సూర్యనారాయణ**



**వెంకటాపూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ వెంకటాపూర్ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు అండగా నిలుస్తున్న సీతక్కను బిఆర్ఎస్ నాయకులు సతీష్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిలు విమర్శించడం సరికాదని ఆయన అన్నారు. విలేకరుల సమావేశంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేశ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడ్ వీరేష్ నాయక్, ఎంపీటీసీ బానోతు భాస్కర్, పీఏసీఎస్ డైరెక్టర్ నక్క సదయ్య, లక్ష్మీదేవిపేట వార్డు సభ్యులు గాజవేని ధనుంజయ, పున్నం, జనక రాజు, రవి, గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ తిరుపతి, ఉపాధ్యక్షులు ముడిగె రవికుమార్, యూత్ అధ్యక్షులు చిర్ర హరీష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నక్క శంకర్, పట్వారీ పల్లె యూత్ అధ్యక్షులు యాదండ్ల రాకేష్, కార్యకర్తలు కాసగాని కొండయ్య, చిలుక సదానందం, దుర్గం అశోక్, శంకర్, నరేందర్, దుర్గం పైడి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు మొండిచెయి

**-కేసులతో ఇబ్బంది పడ్డాం**
**-తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌తోనే అన్ని సాధ్యం**
**-ఆమరణ నిరాహార దీక్ష చేసినా పట్టింపులేని ప్రభుత్వం**
**-పార్లమెంటరీ నియోజకవర్గ ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ నారాయణసింగ్**

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్28, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన ఉద్యమ కారులను మరచిన ప్రభుత్వాన్ని గద్దె దించె వరకు వదిలేది లేదని మహబూ బాబాద్ పార్లమెంట్ నియోజ కవర్గ ఉద్యమ కారుల ఫోరం కన్వీనర్ ధర్మసోత్ నారాయ ణసింగ్ అన్నారు. శనివారం మండ లం లోని సోమ్లతండాలో ఆయన మాట్లాడుతూ.. 2005నుండి తెలంగాణ వచ్చే వరకు ఉద్యమ స్ఫూర్తితో పనిచేసినా తెలంగాణ వచ్చాక ఉద్యమకారులను మరిచిన ప్రభుత్వం బిఆర్ఎస్ అని ఎద్దేవా చేశారు. కేసిఆర్ కుటుంబం,



బందువులు తప్పా ఎవరికి లబ్ధి చేకూరలేదన్నారు. నాపై 14కేసులు, జైలు జీవితం అనుభవించినప్పటికీ అంతేకాకుండా రైల్వే కేసు నేటికి కొనసాగుతూనే ఉందని అయినా బాధ పడడం లేదని తెలంగాణ సాధనలో పని చేయ డం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌తోనే ఏదైనా సాధ్యమని నారాయణ సింగ్ అన్నారు. ఆనాడు 2009లో 357 కిలోమీటర్ల పాదయాత్ర చేసి గ్రామగ్రామాన తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని రగిల్చామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నీళ్ల, నిధులు, నియా మకాలు ఉంటే తెలంగాణ సస్యశ్యామలంగా, ఆర్థికంగా బలోపేతం అవుతుందనే లక్ష్యంతో నాడు పనిచేశామని



తెలంగాణ వచ్చాక ఇంత దుర్మా ర్గంగా తయారవుతుందని అనుకోలే దన్నారు. తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేసిన వారికి పదవులు కట్టబెట్టారని ఆయన ఆరో పించారు. 2009లో కాకతీయ యూనివర్సిటిలో విద్యార్థి విభాగంలో పనిచేస్తున్న సమ యంలో ఆమరణ నిరాహార దీక్షకు పునుకున్న సమయంలో నాటి కేంద్ర సహాయ మంత్రి బండారు దత్తాత్రెయ పరామర్శించడం ఆనాడు ఉత్తేజాన్ని ఇచ్చిందన్నారు. 2018 ఎన్నికల్లో ఉద్యమకారుల తరుపున మహబూబాబాద్ అసెంబ్లీ నియోజక వర్గం నుండి పోటిచేశానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఆత్మ హత్యలు లేని తెలంగాణ లక్ష్యంగా, సామాజిక తెలంగాణ వచ్చిన ప్పుడే అందరి జీవితాలు బాగు పడు తాయ న్నారు. సెప్టెంబర్ 18న రామప్పకు రాహుల్ గాంధీ వచ్చిన సమ యంలో ఉద్యమ కారులను గుర్తించా లని వినతిపత్రం అంద జేసినట్లు తెలిపారు. తెలంగాణ సాధనలో పనిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని అప్పుడే తెలంగాణ ఉద్యమ కారులకు సరైన గుర్తింపు లభిస్తుందన్నారు.

# కమనీయంగా శ్రీదేవి భూదేవి సమేత వేటవెంకటేశ్వరుని కళ్యాణం

**-రంగురంగుల విద్యుత్ దీపకాంతుల అలంకరణతో కళ్యాణమండపం -దేవాదాయశాఖ ఆద్వర్యంలో అట్టహాసంగా స్వామివారి కళ్యాణం నిర్వహణ**

*గార్ల, అక్టోబర్28 ప్రభాతవార్త:*

గార్ల మద్రిగూడెం శ్రీవేటవెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత వేట వెంకటేశ్వరుని కళ్యాణం కమనీయం దర్శించుకున్న భక్తులు పునీతులైనారు. తిరుమల తిరుపతిలో కొలువైనా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి స్వయానా వేటమార్గాన వచ్చి మద్రిగూడెం గ్రామ సమీపాన కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగా



స్వయం భూగా వెలసిన పుణ్యే క్షత్రమం శ్రీపురముగా పిలవబడుతున్న దేవా స్థానంలో పాంచరాత్ర ఆగమన శాస్త్ర ప్రకారం వైభవంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేటవెంక టేశ్వస్వామి బ్రహ్మో త్స వాలలో భాగంగా శనివారం శుద్ధపౌర్ణమి శుభసందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ ంలో ఉదయం 6గం.లకు ప్రాభోదకి, 7గం.లకు నిత్యహవనము, ద్వజాప్రతిష్టాదులు, 9గం.లకు ద్వజారోహణము, గరుధబలి, 10గం.లకు భేరితాడనము, దేవతా హ్వానము, వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలతో స్వామి వారికి పూలమాలలు, పట్టువస్త్రాలు, సమర్పించి భక్తిగా నిర్వహించారు. సుందర మూర్తులైన



శ్రీవేట వెంకటేశ్వర స్వామితో పాటు భూపాల్ పట్టణం లోని ఒంటి మీసంతోట అనే ఉద్యాన వనంలో లభ్యమైన శ్రీదేవి, భూదేవి ఉత్స వ విగ్రహాలను పూలమాలలతో, పట్టువస్త్రాలతో అట్టహాసంగా అలంకరించిన సుందరమూర్తులను వైభవంగా అలంకరించిన ప్రత్యేకంగా రధంపై అలంకరించారు. ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, సర్పంచులు భూక్య బుజ్జి, అజ్మీర బన్సిలాల్, దేవాదాయ, ధర్మదాయ శాఖకార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, ఆలయ కమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, ఉపాద్యక్షులు బూడిదరాణి, ప్రధాన కార్యదర్శి మాళోత్ రమేష్, కార్యవర్గ సభ్యులు మేకల వెంకటేశ్వర్లు, మల్లం పరీక్షన్ నరేందర్, ఆలయకమిటి మాజి చైర్మన్ భూక్య కస్నానాయక్, తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మప్రచార మండలి సభ్యులు మాళోత్ రాములు నాయక్, పుల్లఖండం రమేష్‌బాబు, పలువురు ప్రముఖులు పాల్గొని రధ యాత్రను ళాలతో ఊరేగింపుగా తీసుకవచ్చి ఆలయం కళ్యాణ మండపంలో నింపుకొని పూజలు నిర్వ హించారు. అన్నం అనిల్, పూజిత, సము ద్రాల శేషాచార్యులు, జోత్స్నదేవి, తాటికొండ తరుణ్, అభిజ్ఞ, యాదగిరి శ్రీనివాసస్వామి, వసుంధర, నరేందర్ పద్మ, వెంక నారాయణ కమల, దంపతులు పీటల మీద కూర్చోగా గం.12.05 లకు వంశపారంపర్య అర్చకులు కండ్లకుంట్ల వెంకటా చార్యులు, కృష్ణమా చార్యులు, పవన్ కుమార్, రామాయణం రామా చార్యులు, రామాయణం మధుస్వామి, అచ్యుత్ ఆచార్య, తరుణగిరి యాదగిరిస్వామి, గోవిందు స్వామి, అచ్యుతానందాస్వామి, వేద మంత్రో త్స రణ, మేళతాళాలు, సన్నాయిల నడుమ ఆగమ శాస్త్రోక్తంగా శ్రీదేవి, భూదేవి సమేత వేట వెంకటేశ్వరుని కళ్యాణం చూడడానికి మనిషికి రెండుకళ్ళు సరిపోని విధంగా కమనీయంగా జరిపించారు. పర్చూరి కుటుంబరావు కనకలక్ష్మి దంపతులు, కుటుంబ సభ్యులు కళ్యాణ కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం పాల్గొన్న భక్తులకు లడ్డూప్రసాదాన్ని వితరణ చేశారు. ఎస్సై బాణోత్ వెంకన్న గట్టిపోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. ఈకళ్యాణానికి ఖమ్మం, హైదరాబాద్, కోదాడ, జిల్లాల, అమ్మపాలెం గ్రామస్తులు, గార్ల, మద్రిగూడెం ప్రముఖులు ఆలయకమిటీ చైర్మన్ భూక్య లక్ష్మీకస్నానాయక్ దంపతులు, పర్చూరి కుటుంబరావు కనకలక్ష్మి దంపతులు, జితేందర్ అగర్వాల్ రావూరి వెంకట్రామయ్య, వెంకటరెడ్డి, మహేష్, నరేందర్, టిటిడి ధర్మప్రచార మండలి సభ్యులు రాములునాయక్ మాణిక్యమ్మ, పుల్లఖండం రమేష్‌బాబు దంపతులు, రాంబాబు దంపతులు, శ్రీనివాస్ లక్ష్మి దంపతులు, శ్రీనివాస్ గుప్తా దంపతులు, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు, కనఖ శేఖరం దంపతులు, పబ్బిశెట్టి రంగారావు తరంగిణి, మల్లిబాబు, హరి, అధిక సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు.

## ఆధార్ తరహాలో విద్యార్థులకు
# ఆపార్ గుర్తింపు కార్డు

*నడికూడ, ప్రభాతవార్త:*



నడికూడ మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాద్యాయుడు అచ్చ సుదర్శన్ అద్యక్షతన తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఎస్1 ఫలితాలపై, ఆపార్‌పై చర్చించారు. ఆధార్ తరహాలో విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం 17 అంకెలు ఉండే గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. దేశ వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థల్లో కేజీ టు పీజీ వరకు చదువుత్ను విద్యార్థులకు ఇకపై ఆధార్ తరహాలో ఆపార్(ఆటోమెటెడ్ పర్మినెంట్ అకాడమి అకౌంట్ రిజిస్ట్రీ) అందుబాటులోకి రానున్నదని అన్నారు. ఈ ఆపార్ గుర్తింపు కార్డు విద్యార్థులకు అన్ని విదాలుగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఇందులో భాగంగా తల్లిదండ్రులు ఆంగీకరిస్తూ అనుమతి పత్రం ఇవ్వవల్సి ందిగా ప్రధానోపాద్యాయులు అచ్చ సుదర్శన్ కోరగా దానికి సమ్మతిస్తూ తల్లిదండ్రులు ఆపార్ అంగీకార పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, విద్యా వాలంటరీస్ బాబురావు, పర్శవేని జ్యోతి, ఏఎమ్‌సీ చైర్మన్ అమ్మ హారిక, అంగన్వాడి టీచర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రాణం తీసిన ఈత సరదా..

**ఇద్దరు మృతి, బక్కతండాలో విషాదం**

*నర్సింహులపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త*






పాఠశాలకు సెలవులు రావడంతో ఇంటికి వచ్చిన ఒక్క విద్యార్థి, అదే ఇంటికి దసరా సెలవు లకు అమ్మమ్మ గారి ఇంటికి వచ్చిన మరొక విద్యార్థి సరదాగ ఈత కోసం వెళ్ళి.. ఆకేరు వాగులో శవాలై తేలిన విషాద సంఘటన మండ లంలోని బక్కతండాలో శనివారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై సతీష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....మండలంలోని బక్కతండ జిపికి చెందిన గుగులోతు సతీష్(17), తండ్రి కోటియా వీరి ఇంటికి వచ్చిన భద్రాద్రీ కొత్తగూడెంనకు చెందిన వాంకుడోత్ కార్తీక్ (16) తండ్రి శంకర్ వీరిద్దరు శుక్రవారం సాయిత్రం ఐనప్పటికి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అటు, ఇటు వెతికారు, చివరకు ఆకేరువాగు వద్దకు వెళ్ళగా ఒడ్డున బట్టలు, చెప్పులు విప్పి ఉండగా నీటిలో శవాలై కన్పించారు. పరిస్థితిని గమనిస్తే ఒకరికి ఈత వచ్చినప్పటికి, మరోకరికి ఈత రాకపోవడంతో ఈతరాని వ్యక్తి ఈత వచ్చిన వ్యక్తిని ఆదుముకోవడంతో నీటిలో మునిగారని, సమీపంలో ఎవ్వరు లేకపోవడంతో నీటిలో మునిగి మృతిచెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేసుకున్నట్లు తెలిపారు. చిన్నారులు ఆకాలమృతి చెందటంతో తండాలో విషాదం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్ తండాకు చేరుకుని మృత దేహాలకు పూలమాలలు వేసి నివ్వాళ్ళర్పించి, కుటుంబాలను పరమార్శించి ఓదార్చారు.

# పోస్టల్ బ్యాలెట్ కోసం నవంబర్ 7లోపు ఫారం12(డి) సమర్పించాలి

**మొదటి పేజి తరువాయి :**

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 80సంవత్స రాల వయసు పైబడిన సీనియర్ సిటిజన్లకు 40శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యాంగులకు, కోవిడ్ పాజిటీవ్ కలిగిన వారికి ఇంటినుంచే ఓటుహక్కును వినియోగించుకునే వెసలుబాటు ఉందన్నారు. అదేవిధంగా అత్యవసర సర్వీసులకు చెందిన వారికి ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందన్నారు. నవంబరు 7వ తేదీలోపు రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో సమర్పించే ఫారం -12(డి)లను మాత్రమే పరిగణలోకి తీసుకుని పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఫారం-12(డి) దరఖాస్తులు నోడల్ అధికారి నుంచి రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల నుంచి పొందవచ్చునని, ఎన్నికల సంఘం పోర్టల్ నుంచి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారు సంబంధిత ఆర్‌వో కార్యాలయానికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయాల్సి ఉంటుందన్నారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ప్రత్యేకంగా పోస్టల్ ఓటింగ్ సెంటర్ (పీవీసీ) అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఒకసారి పోస్టల్ బ్యాలెట్‌కోసం నిర్ణీత ఫారం ద్వారా



దరఖాస్తు చేసుకున్న వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటువేసే అవకాశం ఇవ్వరని, ఓటరు జాబితాలో వారిపేరును పోస్టల్ బ్యాలెట్‌కింద మార్కింగ్ చేయబడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# పాలప్యాకెట్లు కొనాలి, అభిషేకాలు చేయాలి

**అభివృద్ధి పేరుతో ఆడంభరాలు**
**అభిషేకాలే**
**కోట్ల రూపాల నిధులు**
**అవినీతిపాలు**
**కేంద్రం నిధులు సైతం**
**అక్రమార్జనకు మళ్లింపు**
**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**
**కుసుమ సతీష్ బాబు**



*వరంగల్ అక్టోబర్ 28 ప్రభాతవార్త:*

పాలప్యాకెట్లు కొనాలి అభిషేకాలు చేయాలి అనే దొరనీలోనే కెసిఆర్ భజన మంత్ర మండలి బిఆరెస్ ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు ఉన్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు అన్నారు. శనివారం వరంగల్ తూర్పులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు పది సంవత్సరాలు కెసిఆర్‌కు అధికారం కట్టబెడితే అహంకారంతో అక్రమార్జనకు పాల్పడి లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డాడని అన్నారు. కెసిఆర్ నిధులు విడుదల చేసానని చెప్పడం ఇక్కడ ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు పోటాపోటీగా దూడూ బస్వాన్నలాగ అభిషేకాలు చేయడం సిగ్గు చేటన్నారు. వరంగల్ తూర్పులో నాలుగు వేల కోట్ల రూపాయల అభివృద్ధి ఎక్కడ చేసాడో చూపించడు కానీ మైక్ దొరకగానే ఏతులు మాత్రమే చెప్తాడని అన్నారు. అరవై ఏండ్ల కిందనే ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉన్న వరంగల్ తూర్పు ప్రజలకు తెలంగాణ వచ్చాక కరువయ్యిందని అన్నారు. చెప్పుకోదగ్గా కళాశాల, కంపెనీలు, నిరుద్యోగులకు ఎంప్లాయ్ మెంట్ చూపించ లేక పోయారని, ఆటో డ్రైవర్ వృత్తి తప్ప ఇంకా ఏం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను దారి మళ్లించి అక్రమాలకు పాల్పడి కోట్ల రూపా యల అవినీతికి పాల్పడ్డారని అన్నారు. ఇప్పటికీ డ్రైనేజి వ్యవస్థ, రోడ్ల వ్యవస్థ అస్త వ్యస్తంగా ఉందని నిరుద్యోగులకు జీవనోపాధి లేకుండా పోయిందని పదేళ్ళ కెసిఆర్ పాలనే బాధ్యత వహించాలని అన్నారు.

వరంగల్ తూర్పు అభివృద్ధిలో వెనక బడిందని అనడానికి కలెక్టరేట్, ఎక్సయిజ్ శాఖ కార్యాలయం, బస్ షెల్టర్ లేదని గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యాలయం ప్రాంగణంలో ఆడిటోరియం, కోసం రెండేళ్ల క్రితం తవ్విన గుంటే సాక్ష్యం అన్నారు. తూర్పు ధద్దమ్మ ఎమ్మెల్యే నిర్లక్ష్యానికి పరాకాష్ట అని కెసిఆర్ పాలనను ఇంటికి సాగానంపక పోతే తూర్పు నియోజకవర్గం మరో దశాబ్ద కాలం వెనక పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తప్పెవరిది, బలి అయ్యేదేవరు ?

**కామ్రేడ్‌లను కాదని గులాబీలో**
**చేరడానికి కారణం**
**గుడిసే చాటున కామ్రేడ్‌ల**
**అరాచకాలా..**
**గుడుసెల్లో రాజుకున్న**
**రాజకీయానికి కారకులెవరు**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

గూడు కోసం నిరంతరం పోరాటం చేసిన చోటనే మనోబావాల కోసం తోడుండి ముందు నడిపిన వారి పైనే తిరుగుబాటు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పేదల కోసం అండగా ఉండే ఎర్ర జెండా నేల కూల్చి గులాబీ జెండా ఎగురటకు కామేడ్రల అరాచకాలే అసలైన కారణం అని గులాబీ జెండా చేతపట్టిన తీరును చూశాక చెప్పకనే చెప్పారు అనడంలో సందేహం లేదనిపిస్తుంది గుడుసే వాసుల తీరు. కామ్రేడ్‌లు గుడేసెల కోసం చేసిన భూపోరాటంను రాష్ట్ర నలుదిక్కుల నుండి చూసింది అనడంలో సందేహం లేదు. ఖిలా వరంగల్ లోని సిపిఎం పార్టీ రంగసాయిపేట ఏరియా శాఖ ఆధ్వర్యంలో వేలాది మందితో జక్కలోద్ధిలో దాదాపు రెండు సంవత్సరాల క్రితం గూడు లేని నిరుపేదల కోసం చేసిన భూ పోరాటం తీరు రాష్ట్రంలో, ఉమ్మడి వరంగల్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

**గాలాబీ జెండా ఎగురటకు కారణం:**

జక్కలొద్ది భూ పోరాటంలో ఒక్కసారిగా పెనుమార్పులు సంభ వించాయని రాత్రి, పగలనక గూడులేని పేదల కోసం పోరాటం చేసిన కామ్రేడ్ లను కాదని ఇప్పుడు గులాబీ నేతలను పట్టుకున్నారు. ఎర్ర జెండాను నేల కూల్చి గులాబీ జెండా చేత పట్టి కామ్రేడ్‌ల అక్రమ వసూళ్లు, అరాచకాలు, అణచివేత, అక్రమ వేధింపులు, పలు పార్టీలతో సెటిల్ మెంట్లతో చేస్తున్న తీరుతో విసిగి వేసారమని ఆరోపణలు చేస్తున్నారు. కామ్రేడ్ లపై తిరుగుబాటు చేసి తరిమి వేసే స్థాయికి చేరడంతో మళ్లీ ఒక్కసారిగా జక్కలొద్ది భూ పోరాటం చర్చ వేదికగా మారింది.

**గుడిసెలల్లో రాజుకున్న రాజకీయం:**

గుడేసేల వెనుక రాజకీయం నడుపుతున్నది ఎవరని కామ్రేడ్‌లను కాదని గులాబీ నేతలను తెచ్చింది ఎవరని అనే చర్చ మొదలైంది. అలా ఉంటే కాంగ్రెస్ నుండి బలమైన నాయకులు గుడేసేల ప్రాంతానికి చేరుకోవడంతో వారిపై



తిరుగుబాటు చేయడం పై కారణాలు ఏమిటనే కోణంలో ప్రజ సంఘాలు ఆలోచనలో పడ్డాయి. ఇదంత ఎన్నికల రాజకీయమా లేక కామ్రేడ్‌ల అరాచకాల అధారాలు ఉన్నాయ అనే కోణం కూడ లేక పోలేదు. పత్రిక సమావేశంలో మాత్రం సిపిఎం వారు ఇది గులాబీ నేత గుండాల పని అంటు ఏది ఏమైన జక్కలొద్ది మాదంటున్నారు. ఏది ఏమైన గుడుసే వాసులు గొంతు విప్పుతేనే అసలు తతంగం బయటపడేది చూడాలని నగర ప్రజలు అంటున్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేస్తే మొండి చేయి చూపారు

**మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి**
**స్వతంత్ర అభ్యర్థిగా నైనా**
**గెలిపిస్తాం:ప్రవీణ్ రెడ్డి అభిమానులు**

*ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ*



హుస్నాబాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీని బలోపేతానికి కృషి చేస్తే మొండి చేయి చూపారని మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ముల్కనూర్ లోని ప్రవీణ్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచి గ్రామాల అభివృద్ధికి కృషి చేశానని అనంతరం 2018 లో హుస్నాబాద్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తానని చెప్పి పొత్తులో సిపిఐకి టికెట్ ఇచ్చి మొండి చేయి చూపారని గత ఐదునెలలుగా హుస్నాబాద్ నియోజకవర్గంలో 100 గ్రామాల గడపగడపకు కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేసిన స్థానిక బలం ఉన్న నాయకుడిని కాదని స్థానికేతరుడికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చి మొండి చేయి చూపారని అన్నారు. పార్టీ అభిమానుల అభిప్రాయ మేరకు కార్యాచరణ ప్రకటిస్తానని ప్రజలు వెంట ఉండి స్వతంత్ర అభ్యర్థిగా గెలిపిస్తామని అభిమానులు మనో ధైర్యాన్ని ఇవ్వడం సంతోషం అన్నారు. హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ పోలిశెట్టి శివయ్య మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు కేతిరి లక్ష్మారెడ్డి గజ్జల రమేష్ మంగ రామచంద్రం కోడకండ్ల సుదర్శన్ రెడ్డి మాడుగుల చింటూ తదర ప్రవీణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అబి మానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణంతో వీరభద్రుడి ఆలయం మూసివేత

*ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ*

తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ వీరభద్ర ఆలయాన్ని చంద్రగ్రహణం వల్ల మూసివేశారు. శనివారం రోజున ఆలయ ఈవో కిషన్ రావు మాట్లాడుతూ శనివారం రోజు మధ్యాహ్నం స్వామివారికి మహా నివేదన జరిపి మధ్యాహ్నం ఒకటి న్నరకు ఆలయ ద్వారా బంధనం గావించడం జరిగిందని తిరిగి ఈనెల 29వ తేదీ ఉదయం మహా సంప్రోక్షణ అభిషేకములు జరిపిన అనంతరం 9 గంటల నుండి భక్తులకు అర్చనలు అభిషేకములు ఇతర అర్జిత సేవలు జరుపబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



వరంగల్ వార్త

## మహిళల అభివృద్ధి కోసం కేసీఆర్ ఎనలేని కృషి

**సరోగసి సభ్యురాలు డా.హరి రమాదేవి**

*ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ*



తెలంగాణలో మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కెసిఆర్ కృషి చేశారని స్టేట్ సరోగసి సభ్యురాలు డాక్టర్ హరి రమాదేవి అన్నారు. శనివారం మండల టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల టిఆర్ఎస్ మహిళా విభాగ అధ్యక్షురాలు ఏనుగు సత్యవతి సరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి హరి రమాదేవి ఎంపీపీ జక్కుల అనిత రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టని పథకాలను ఆడబిడ్డల కోసం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కేసిఆర్ కిట్ గృహలక్ష్మి లాంటి అనేక పథకాలను మహిళ ఆర్థిక అభివృద్ధి చెందాలని కాంక్షతో కెసిఆర్ ప్రవేశపెట్టాడని కొనియాడారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకాలు కళ్యాణం జరిగిన ప్రతి ఇంటికి ఎమ్మెల్యే సతీష్ బాబు కృషి వల్లనే చేరిందని మూడోసారి ముచ్చటగా మృదు స్వభావి మచ్చలేని మంచి మనిషి అయినా ఎమ్మెల్యే సతీష్ బాబును మహిళలు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా ఎంపిటిసిలైనా అప్పని పద్మ బిక్షపతి సాతూరి రమ ఆంజనేయులు యాతపోలు రాజమణి శ్రీనివాస్ కౌసల్య జిల్లా వడ్డెర సంఘం మహిళ అధ్యక్షురాలు బాలమణి టిఆర్ఎస్ పార్టీ మహిళ గ్రామ శాఖ అధ్యక్షులు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**మల్లికుదుర్ల సర్పంచ్ రాజిరెడ్డి**
**..మండల బీ.ఆర్.ఎస్ యూత్ కోశాధికారి**
**నూతుల కంటి భగవాన్**

*ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ*

మల్లికుదుర్ల సర్పంచ్ గోదల రాజిరెడ్డి ఆధ్వర్యంలో వేలేరు మండలం లోని మల్లికుదుర్ల, కుమ్మరిగూడెం గ్రామాలలో బీఆర్ఎస్ మేని పోస్ట్ లో ఉన్న పథకాలను వివరిస్తూ ప్రచారం చేసారు. ఇన్ని సంవత్సరాలలో చేసిన అభివృద్ధి పనులను చుడాలని, స్టేషప్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలించాలని కోరుగూ మల్లికుదుర్ల గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను ప్రజల ముందుకు తీసుకెళ్తూ రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రతి గ్రామపంచాయతీ సస్యశ్యామలం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోదల రాజిరెడ్డి, ఎంపీటీసీ బాల్య వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్, మండల యూత్ అధ్యక్షుడు సురేష్, మండల యూత్ కోశాధికారి భగవాన్ బొజ్జ సమ్మయ్య, మల్లారెడ్డి, రవీంద్ర యాదవ్, రాజు, వీరస్వామి, ఆదాం, సాయి, సాంబయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త

# మాయమాటలు చెప్పే కాంగ్రెస్‌పార్టీని నమ్మొద్దు

**-బీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

*బచ్చన్నపేట, అక్టోబరు 28 ప్రభాతవార్త :*

మాయమాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీని నమ్మి రానున్న ఎన్నికల్లో మోసపోవద్దని అధికార దాహంకోసం కాంగ్రెస్ నాయకులు పాకులాడుతున్నారని వారి మాయమాటలు ఎవరూ నమ్మవద్దని జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కొడ్వటూరు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, మాజీ ఆప్కోచైర్మన్ మండల శ్రీరాములు, రైతుబంధు జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, ఎంపీపీ భావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజుతో కలిసి మండలంలోని తమ్మడపల్లి, చిన్నరామన్‌చర్ల, పోచన్నపేట గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో డప్పువాయిద్యాలతో ఆడపడుచులు బతుకమ్మలతో ఆటపాటలతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో సంక్షేమ పథకాలు ఇచ్చేది కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు.



సీఎంకేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టో ప్రకారం ఎన్నికలలో గెలిచిన వెంటనే రైతుబీమా మాదిరిగా కేసీఆర్ బీమా పేరిట రాష్ట్రంలో ఐదులక్షల రూపాయల బీమా సౌకర్యాన్ని అందించనున్నట్లు మహిళలకు 400లకే గ్యాస్ సిలిండర్, పెన్షన్‌సౌకర్యం, 2వేల నుంచి 4వేలవరకు, వికలాంగులకు నాలుగు వేల నుంచి ఆరు వేల వరకు పెన్షన్ అదేవిధంగా పేదల సంక్షేమమే లక్ష్యంగా 9సంవత్సరాల కాలంలో ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఇతర పార్టీ నాయకులు కేవలం ఎన్నికల సమయంలోనే కనిపిస్తారని తాము మాత్రం నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సాదకబాధక విషయాలలో అండగా ఉంటున్నామన్నారు. కార్యక్రమంలో బచ్చన్నపేట వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, సర్పంచ్‌లు వడ్డేపల్లి మల్లారెడ్డి, మేకల కవిత, ఖలీల్ బేగం, గట్టు మంజుల, నరెడ్ల బాల్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, మహ్మద్ షబ్బీర్, కొండి వెంకటరెడ్డి, మల్లవరం వెంకటేశ్వర్‌రెడ్డి, వేముల బాలరాజు, ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి, ఎండి.ఫిరోజ్, కంసాని మహేందర్‌రెడ్డి, గుర్రపు బాలరాజు, అజీమ్, జూకంటి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన ఉషాదయాకర్‌రావు

*దేవరుప్పుల, అక్టోబరు 28 ప్రభాతవార్త :*




దేవరుప్పుల మండలకేంద్రంలో నూతన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎర్రబెల్లి దయాకర్‌రావు ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు ప్రారంభించారు. స్థానిక బస్టాండ్ ప్రాంగణంలో గల హనుమాన్ దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో పార్టీ కార్యాలయానికి తరలిరాగా ఉషాదయాకర్‌రావుకు మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్, జిల్లానాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి స్వాగతంపలుకగా వేదపండితులు ఉప్పుల రమేష్‌శర్మ పూజలు చేయగా పార్టీ కార్యాలయాన్ని ఉషాదయాకర్‌రావు ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఉషాదయాకర్‌రావు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకోసం ప్రతీ ఒక్క కార్యకర్త ఓ సైనికుడిలా కృషిచేయాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో అధిక మెజార్టీ దిశగా ముందుకెళ్లాలని, ప్రతిపక్షాలు ఎన్ని ఆరోపణలు చేసినా చివరికి రాష్ట్రంలో పాలకుర్తిలో కారు దే హవా అని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తీగల దయాకర్, ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, జిల్లా నాయకుడు పల్లా సుందర్‌రాంరెడ్డి, దేవరుప్పుల గ్రామసర్పంచ్ ఈదునూరి రమా నర్సింహారెడినడ, చింతరవి, ఏల సుందర్, పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్లుతున్న బీజేపీ అభ్యర్థి లేగ రామ్మోహన్‌రెడ్డి

*దేవరుప్పుల, అక్టోబరు 28 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలంలో స్థానిక చౌరస్తానుంచి ర్యాలీగా మండలకేంద్రంలో కార్యకర్తలతో కలిసి పాలకుర్తి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి లేగ రామ్మోహన్‌రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో



లేగ రామ్మోహన్‌రెడ్డి ప్రజలతో మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని, కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని, కమలం పువ్వు గుర్తుపై ఓటువేసి ప్రధానమంత్రి నరేంద్రమోడీ మార్గదర్శకత్వంలో పాలకుర్తి నియోజకవర్గంలో, తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అవకాశం కల్పించి డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో చింత సృజన్, బాగాల నవీన్‌రెడ్డి, దుబ్బ రాజేశేఖర్ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## పోలీసుల తనిఖీలో నగదు లభ్యం

*ప్రభాతవార్త ప్రతనిధి,జనగామ :*

కొడకండ్ల మండలంలోని మొండ్రాయి క్రాస్ రోడ్డులోని పోలీసుల చెక్‌పోస్టు వద్ద శనివారం పోలీసులు వాహనాలు తనిఖీచేస్తుండగా లక్షా పదిహేను వేల రూపాయల నగదు పట్టిబడింది. పోలీసుల విచారణలోజనగామకు చెందిన రైస్ మిల్లు యజమాని సిహెచ్.దయాకర్‌రెడ్డి తన దగ్గర పనిచేసే ఉద్యోగులకు జీతాలు తీసుకెళ్లుతున్నానని తెలిపారు. ఇట్టి నగదు వ్యవహారాన్ని త్రిసభ్యకమిటీకి రెఫర్ చేయడం జరిగిందని ఎస్ఐ శ్రావణ్‌కుమార్ తెలిపారు.

## పత్తిసాగుపై రైతులకు అవగాహన సదస్సు

*రఘునాథపల్లి, అక్టోబరు 28 ప్రభాతవార్త :*



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం యాదాద్రి భువనగిరి, కేంద్రీయ పత్తిపరిశోధన కేంద్రం నాగపూర్ ఆధ్వర్యంలో పత్తిసాగు పద్ధతిపై కోమల్ల గ్రామంలో రైతు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి సాగు గురించి ఆధునిక వ్యవసాయ పద్ధతిలో పత్తిసాగు చేపట్టాలని పంట మార్పిడి పంటల సాగు చేపట్టాలని రైతులను కోరారు. కార్యక్రమంలోపత్తిపంట ప్రధాన శాస్త్రవేత్త జి.వీరన్న మాట్లాడుతూ అధికసాంద్రత పత్తిసాగులో పాటించాల్సిన మొలకలను ఆధునిక పద్ధతులను యంత్రీకరణ గురించి రైతులకు వివరించారు. తెగుళ్ల శాస్త్ర విభాగం శాస్త్రవేత్త పత్తి పంటలో వచ్చే తెగుళ్ల వాటి నివారణ చర్యలను పత్తిపంటలోను ఆశించు పురుగులు వాటి నివారణకై పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్‌కుమార్ వివరించారు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ బి.మధు, శేఖర్, మమత, వివిధ ప్రైవేటు కంపెనీ ప్రతినిధులు, మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రెడినడ, మేనేజర్ చంద్రశేఖర్, ప్రాజెక్టు యంగ్ ప్రొఫెసర్ ఎం.వేణు, బి.సుమలత, జి.నిహారిక, గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించాలి

*బచ్చన్నపేట, అక్టోబరు 28 ప్రభాతవార్త :*



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే వరిధాన్యం విక్రయించాలని బచ్చన్నపేట ఏపీఎం నాగేశ్వర్‌రావు కోరారు. మండలంలోని కొడ్వటూరు గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తప్ప దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ సత్యనారాయణ, జీపీ సెక్రటరీ రూప, వీవోఏ వాణి, సభ్యులు ఎం.శోభ, సరోజన, పద్మ, మనీషా, మహేశ్వరి, హమాలీలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

*తరిగొప్పుల, అక్టోబరు 28 ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు ప్రజల్లో భరోసా కలిగించాయని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని మరియాపురం గ్రామంలో ఇతర పార్టీల నుంచి కొంతమంది కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి శనివారం కొమ్మూరి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. పార్టీలో చేరిన వారిలో ఎర్రం ఎన్నారెడ్డి, అలచిన్‌రెడ్డి, వటి జయపాల్‌రెడ్డి, చాట్ల ప్రతాప్, సుమన్, మారబోయిన ఆంజనేయులు, ఆరుట్ల చంద్రకళతోపాటు దాదాపు 45మంది పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈసందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాల్లో పల్లెల్లో అభివృద్ధి జరిగిందని, ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమ అభివృద్ధి పాలన సాధ్యమన్నారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్, బృంగి శివకుమార్, ఎర్ర సిద్దులు, పలుచని రాజు, పండుగ కనకయ్య, గంగం నరసింహారెడ్డి, యాట క్రాంతి, మంద చంద్రయ్య, దామెర లూకా, గోరంతల వీరన్న, పోచయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారకళ్యాణం

*చిల్పూర్, అక్టోబరు 28 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలం వెంకన్న సన్నిధిలో వేదమంత్రోచ్ఛరణలతో అంగరంగవైభవంగా శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణంను శనివారం అర్చకులు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి అధికసంఖ్యలో భక్తులు హాజరై కన్నుల పండువగా తిలకించారు. కళ్యాణం అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో అన్నదాతలు ధర్మాసాగర్ వాస్తవ్యులైన తిరునగరి అరుణ్; నలిని, మోహన్, పద్మ అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది రమేష్, విశాల్, రాజశేఖర్, వీరన్న పాల్గొన్నారు.

# ఝాన్సీరెడ్డి కోడలు యశస్వినిని ఆశీర్వదించి గెలిపించండి

**దేవరుప్పుల, అక్టోబరు 28 (ప్రభాతవార్త) :** దేవరుప్పుల మండల ఒయు జేఏసీ వ్యవస్థాపక సభ్యులు ఇప్ప పృథ్విరెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కోడలు మామిడాల యశస్వినిని ఖరారు చేసిందని, ఝాన్సీ రెడ్డిని ఎదురుకునే ధైర్యం, సమర్థత లేక ఎర్రబెల్లి దయాకర్‌రావు అనేక కుట్రలు చేసి భారత పౌరసత్వం రాకుండా అన్నివిధాలుగా అడ్డుకున్నాడని తెలిపారు. ఎలాగైన పాలకుర్తికి ఎర్రబెల్లిని ఓడించాలని తన కోడలు మామిడాల యశస్వినిని బరిలోకి దించడం జరిగిందని, ఇందుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలుసోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ఖర్గే, మాణిక్‌రావ్ ఠాక్రే, రేవంత్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. గత తొమ్మిదేళ్లుగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం, ఎర్రబెల్లి దయాకర్‌రావు పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజల కనీస మౌలిక అవసరాలు అయిన విద్య, వైద్యం, తాగునీరును కూడా కల్పించలేదని, గత నెల రోజులుగా ఝాన్సీ రెడ్డి గడపగడపకు తిరుగుతున్న సమయంలో ప్రజలు అనేక సమస్యలను తెలియచేశారని, ఇండ్లులేని నిరుపేదలో వేల సంఖ్యలో నియోజక వర్గంలో ఉన్నారని, బీఆర్‌ఎస్ పార్టీ ప్రకటించిన సంక్షేమ పథకాలు ఎక్కడా అమలు కాలేదని, ఎక్కడో ఒకచోట అమలు జరిగినా అవన్నీ పార్టీ నాయకులకు మాత్రమే దక్కాయి తప్ప పేదప్రజలు నోచుకో లేదన్నారు. పాలకుర్తి ప్రజలు దయాకర్‌రావును ఒడగొట్టాలనే నిర్ణయానికి వచ్చారన్న విషయం స్పష్టంగా కనిపిస్తుందని, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల గురించి ప్రజల్లో మంచి అభిప్రాయం నెలకొంద న్నారు. ఎన్నికలకు కేవలం ముప్పైరోజుల సమయం మాత్రమే ఉందని, ఈ కొద్దిసమయంలో మనలో ఉన్న విభేదాలు పక్కనపెట్టి పార్టీ గెలువ కోసం కృషిచేద్దామని, ప్రభుత్వం వచ్చాక పనిచేసిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే, పాలకుర్తిలో గెలిచేది కూడా కాంగ్రెస్ పార్టీయేనని తెలిపారు.



## మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**రఘునాథపల్లి, అక్టోబరు 28 (ప్రభాతవార్త) :**



రఘునాథపల్లి మండలకేంద్రంలో బీజేపీ బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించిన సందర్భంగా ఓబీసీ మోర్చ జనగామ జిల్లాప్రధాన కార్యదర్శి దొమ్మాట రాజు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ, బీజేపీ జాతీయ అధ్యక్షులు జెపీ నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు, నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుండె విజయరామారావు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే 57శాతం ఉన్న బీసీలకు ప్రాధాన్యత ఇస్తూ బీసీనే ముఖ్యమంత్రి చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించడం జరిగిందన్నారు. రాష్ట్రం ఏర్పడక ముందు కేసీఆర్ దళితుడినే ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి బూటకపు మాటలు చెప్పిన కేసీఆర్ దళితులను మోసం చేశాడన్నారు. సుదీర్ఘ కాలం రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ బీసీ ముఖ్యమంత్రిని చేయలేదని అన్నారు. రెండుపార్టీలు బీసీలను ఓటు అడిగే నైతిక హక్కు లేదని ఆయన అన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ అంజిరెడ్డి, జిల్లా కార్యదర్శి వల్లాల ఉపేందర్, జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేశం, సీనియర్ నాయకులు మరికాల వెంకట్‌రెడ్డి, కల్వగూరి ప్రభాకర్, కిసాన్‌మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కోడెల యాదగిరి, ప్రధాన కార్యదర్శి పుప్పాల వేణు, కార్యవర్గ సభ్యులు దైతల రంజిత్, రంగురాజశేఖర్, చెవ్వరాజు, బ్రదర్‌సింగ్, హుస్సేన్, వల్లాల శ్రీనివాస్, బొల్ల అకిల్, నీల అశోక్ పాల్గొన్నారు.

## వైకుంఠ దామాలకు సోలార్ వెలుగులు !

### -పనులను పరిశీలించి సూచనలు ఇచ్చిన ఎంపీవో

**మేడారం, (ప్రభాతవార్త) :** వైకుంఠ దామాలలో సోలార్ వెలుగులు సోకుతున్నాయి. ఈ దామాలు ఏర్పాటు చేసిన దగ్గర నుండి సాయంత్రం వెళ్ళిన శరణార్థులు చీకట్లోనే మృతదేహాలను కణనం చేసి వచ్చేది. ఇక నుండి అలాంటి ఇబ్బందులు లేకుండా మండల పరిధిలోని అన్ని జీపీలలో వైకుంఠ దామాలలో సోలార్‌లు ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఇప్పటికే మండల పరిషత్ కార్యాలయానికి సోలార్‌లు వచ్చాయి. వీటిని గ్రామాల వారీగా అన్ని గ్రామపంచాయతీలకు పంపించారు. వైకుంఠ దామాల్లో అమర్చే పనులను ఎంపీవో శ్రీధర్‌రావు పరిశీలిస్తున్నారు. గ్రామపంచాయతీ గ్రామాలలో ఎవరైనా మృతిచెందితే కణనం చేసేందుకు ఊరి చివరిలోని ప్రభుత్వ భూమిలో ఈ వైకుంఠ దామాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కానీ మండల పరిధిలోని పలు గ్రామాలలో మృతదేహాలను వైకుంఠదామాలకు తీసుకువచ్చి కణనం చేయాలని సర్పంచ్‌లు, అధికారులు సూచించారు. కొందరు వ్యక్తులైతే పట్టించుకోకుండా గ్రామశివారులోని బైరుభూముల్లో కణనం చేస్తున్నారు. వైకుంఠ దామాల్లో బోర్లు ఏర్పాటు చేసి వల్లని నీటితో స్నానం చేసేందుకు వెసులుబాటు కల్పించారు. చీకట్లో స్నానాలు చేయకుండా సోలార్ లైట్ల వెలుగులను వినియోగంలోకి తీసుకువచ్చారు. ప్రతి గ్రామపంచాయతీ కారోబార్ సిబ్బంది పనులను ముమ్మరంగా చేస్తున్నారు.

## అనుమానాస్పదంగా శ్రీనిధి మరణం

### -ఆర్ఎంపి చికిత్సే ప్రాణం తీసిందన్న కుటుంబ సభ్యులు

### -మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని

### డిఎంహెచ్వో ఎస్పీలకు ఫిర్యాదు

**గోవిందరావుపేట (ప్రభాతవార్త):**



మండలంలోని దుంపల్లిగూడెం గ్రామంలో ఈనెల 11వ తేదీన మృతి చెందిన మేడ శ్రీనిధి(20) మరణం తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతురాలి మరణంపై పోస్టుమార్టం చేయకపోవడం, ఆర్ఎంపీ తప్పుడు చికిత్స చేయడం, విషయాన్ని కప్పిపుచ్చడానికి స్థానిక పెద్ద మనుషులు రాజీ కుదిర్చే ప్రయత్నం చేయడం ఇంత జరుగుతున్న మృతురాలి కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కేసు నమోదు కాకపోవడంతో, మండలంలోని ప్రజలు శ్రీనిధి మరణ విషయంలో అనుమానాలు వ్యక్తం చేస్తూ పలు విధాలుగా మాట్లాడుకోవడం చర్చనీయాంశంగా మారింది. చికిత్స ముందురోజు వరంగల్‌కు చెందిన సిగ్మా ఆస్పత్రిలో అన్ని రకాల పరీక్షలు చేయింగా ఎలాంటి అనారోగ్యం లేదు అని రిపోర్ట్ వచ్చిన మరుసటి రోజే మృతురాలు నీరసంగా ఉందని అనడంతో కుటుంబ సభ్యులు స్థానిక ఆర్ఎంపి కందాల ఉపేందర్ రెడ్డి ద్వారా చికిత్స చేయించిన క్రమంలో ఐవి ఫ్లూయిడ్ పెట్టడంతో విపరీతమైన చలి రావడంతో, ఆర్ఎంపీని పిలవగా ఇంజక్షన్ ఇవ్వడం జరిగింది. అప్పుడే అస్వస్థతకు లోనైంది. అతినికి అర్హతలు, లేకపోయినా తప్పుడు చికిత్స చేయడంతో అతను ఇచ్చిన, ఇంజక్షన్ వికటించి పల్స్ రేటు పడిపోవడంతో మల మూత్ర విసర్జనలు కావడంతో స్థానికంగా ఉన్న ఆర్ఎంపి దగ్గరికి తీసుకువెళ్లగా వెంటనే వరంగల్ తీసుకెళ్ళమని, సూచించిగా వరంగల్ తీసుకువెళ్లి, అక్కడ ఆస్పత్రిలో ట్రీట్మెంట్ చేయడానికి డాక్టర్లు సన్నిద్ధం అవుతుండగా అప్పటికే ఆమె మృతి చెందిందని వారు తెలిపారు. అనంతరం మృతదేహానికి పోస్టుమార్టం చేపిస్తామని కుటుంబ సభ్యులు అంటే స్థానిక ఉపసర్పంచ్ కొందరు పెద్ద మనుషులతో కలిసి మాట్లాడుకుందామని, మీకు న్యాయం చేస్తామని నమ్మబలికి, మృతదేహాన్ని దహనం చేయించి విషయాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు. ఈ విషయమే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఎలాంటి కదిలిక లేకపోవడంతో మృతురాలి కుటుంబ సభ్యులు శుక్ర, శనివారాలలో జిల్లా వైద్యాధికారి మరియు ఎస్పీలకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.





## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



కొడకండ్ల మండలకేంద్రానికి చెందిన జూబ్లీహిల్స్ బజార్‌కు చెందిన యూత్ నాయకులు శనివారం మండలపార్టీ ఉపాధ్యక్షులు ఎండి.ఆసిఫ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ పార్టీలో కొత్తగా చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కడారి ఉమేష్, కోటగిరి అనిల్, యాకేష్ యాదవ్, నమాల సాయి, వినయ్, రాజు, ఎన్.వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



కొడకండ్ల మండలకేంద్రంలోని పార్టీకార్యాలయంలో శనివారం డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో ఏడునూతుల గ్రామం నుంచి బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన యువకులు బొల్ల విజయ్, దేశగాని సాయి, పాము ఆంజనేయులు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము, జడ్పీటీసీ కేలోతు సత్తమ్మ, వెంకటేశ్వర్‌రావు, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్, ప్రేమ్‌కుమార్, దేవస్థాన కమిటీ డైరెక్టర్ కోటగిరి కుమార్, ప్రేమ్, భిక్షపతి, దూదిగాని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

**జఫర్‌గడ్, అక్టోబరు 28 (ప్రభాతవార్త) :** జఫర్‌గడ్ మండలంలోని దుర్గియతండా గ్రామంలో పాలకుర్తి ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించడం జరిగిందని ఎక్సైజ్ సీఐ సంతోష్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా దుర్గియతండాలో గుడుంబా తయారు చేస్తున్నారని సమాచారం రావడంతో బాదావత్ దేవా ఇంటిపై దాడులు నిర్వహించగా పదిలీటర్ల గుడుంబా, వంద లీటర్ల పానకం దొరగడం జరిగిందని, అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈదాడులలో ఎక్సైజ్ ఎస్ఐ పద్మ, సిబ్బంది సర్వర్ నవీన్‌కుమార్, సుజాత, వెంకటేష్ పాల్గొన్నారు.



# జయశంకర్ వార్త


భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

## -పార్టీలోకి స్వాగతించిన గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి భూపాలపల్లి రూరల్ మండల వైస్ ఎంపిపి సముద్రాల దీపారాని-శ్రీనివాస్ దంపతులు, కమలాపూర్ గ్రామ బిజేపి మాజీ ఎంపిటీసీ రేగళ్ల భాగ్యలక్ష్మీ-సదానందం దంపతులు చేరారు. కమలాపూర్ మాజీ సర్పంచ్ గుండు సమ్మయ్య కూడా చేరారు. ది కాకతీయ లారీ అసోసియేషన్ అధ్యక్షులు బాల్‌చంద్ నాయక్ చేరారు. వీరితో పాటు కమలాపురం గ్రామం నుండి సుమారు 150మంది కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ప్రకటించారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి పట్టణ కోశాధికారి, జవహర్ నగర్ కాలనీకి చెందిన పెరుమాండ్ల తిరుపతి గౌడ్



పార్టీలో చేరారు. 8వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి ముత్యాల రాజబాబు గౌడ్ కూడా కాంగ్రెస్ పార్టీ తీర్థన పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి భూపాలపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిస ప్రసిడెంట్ అయిత ప్రకాష్ రెడ్డితో కలిసి కండువా కప్పిన భూపాలపల్లి ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు స్వాగతించారు. చేరికల కార్యక్రమంలో వారివెంట కమలాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాలకుర్తి వెంకటస్వామి, గ్రామ మాజీ సర్పంచ్ తోట సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామినేని రవీందర్‌తలో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు మేలు

## - 14వ వార్డు కౌన్సిలర్ దార పూలమ్మ

భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని 14వ వార్డు కౌన్సిలర్ దార పూలమ్మ అన్నారు. శనివారం భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో ఆమె ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రవేశ పెడుతుందన్నారు. మరోసారి బీఆర్ఎస్‌కు అవకాశం కల్పించాలన్నారు. భూపాలపల్లి పట్టణంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కృషితో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఇంటింటికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని గుర్తు చేశారు. రమణారెడ్డి మరోమారు గెలిస్తే పట్టణం రూపురేఖలు మారి మరింత అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కోఆప్షన్ మెంబర్ దొంగల ఐలయ్య, వార్డు నాయకులు సారంగపాణి, క్రాంతి, స్వామి, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 46వ సారి రక్తదానం చేసిన యువకుడు

భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన గుమ్మడి ప్రదీప్ అనే యువకుడు 46వ సారి రక్తదానం చేశారు. శనివారం పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నిర్వమించిన రక్తదాన శిభిరంలో పాల్గొని రక్తదానం చేశారు. కరోనా ప్రభావితం అధికంగా ఉన్న సమయంలో కూడా యువకుడు రెండుసార్లు ప్లాస్మా దానం చేశారు. ఈసందర్భంగా 46వ సారి రక్తదానం చేసిన గుమ్మడి ప్రదీప్‌ను జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అభినందించారు.

# బిఆర్ఎస్ పార్టీ విస్తృత ప్రచారం

భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు కౌన్సిలర్ ముంజంపల్లి మురళీధర్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి గడపగడపకు తిరుగుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అందించినా సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, వార్డులో చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తూ బిఆర్ఎస్ మేనిఫేస్టోలో పెట్టిన పథకాల గురించి వివరించారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు దాసరి ప్రహ్మారెడ్డి, కట్ట నరసింహ చారి, భాస్కర్, సుధాకర్, అంబటి భూమయ్య, పుల్యాల ఓదేలు, సామంతుల రాజయ్య, భాస్కర్, సత్యనారాయణ, లక్ష్మీరాజం, రమేష్, యూత్ అధ్యక్షుడు భూక్య శ్రీరామ్, సాయి, చంద్రగిరి ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు వేయాలి

## -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



ఎన్నికలలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో స్వీప్ ఆధ్వర్యంలో ఎన్నికలలో ఓటరు భాగస్వామయ్య, ఓటు వేయడంపై ప్రజలను చైతన్య పరుచుటలో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు. ఇట్టి ర్యాలీని మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీ సీఇఓ విజయలక్ష్మి, జిల్లా సంక్షేమాధికారి నాగేశ్వర్ రావు, మున్సిపల్ కమీషనర్ అనిల్ కుమార్, మేనేజర్ స్వామి, ఆర్ఐ భాస్కర్, మున్సిపల్ సిబ్బంది, అంగన్‌వాడీ, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రలోభాలకు లొంగవద్దు ఏఎస్పీ

## కమలాపురంలో పోలీసు ప్రత్యేక బలగాల కవాతు

## ఓటర్లలో ధైర్యం నింపేందుకే

మంగపేట అక్టోబర్28, ప్రభాతవార్త

ఓటర్లు రాజకీయ నాయకులు పెట్టే ప్రలోభాలకు లొంగ వద్దని ఏటూర్‌నాగారం ఏఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. ఎవరికీ బయపడ వద్దని ఓటర్లను చైతన్య పర్చడం కోసం, స్వేచ్ఛగా ఓటు వేయాలని అ ందులో బాగంగా మంగపేట మండలంలోని కమలాపురంలోని వీధుల్లో, ప్రధాన రహదారిపై ప్రత్యేక బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. ప్రతీ ఒక్కరూ ఓటు వేయడం వారి భాధ్యత అని ఏఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు.అందులో బాగంగానే శనివారం కమలాపురంలో కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవలె 5రాష్ట్రాలకు ఎన్నికల తేదీని ప్రకటించారని వాటిలో తెలంగాణా రాష్ట్రం కూడా ఉందని ఎన్నికల తేదీని ప్రకటించిన రోజు నుండే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని ఈఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ స్వేచ్ఛా స్వాతంత్ర్యంగా ఓటు వేయాలని ఆయన కోరారు. ఈఎన్నికలను పోలీసు అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని విధులు నిర్వహిస్తున్నారని రాష్ట్ర బలగాలతో పాటు, కేంద్ర బలగాల సమన్వయంతో ఎన్నికల్లో పాల్గొంటామన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తాని ప్రజల్లో ధైర్యాన్ని నింపుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో సీఐ రాజు, మంగపేట ఎస్ఐ రవికుమార్, ర్పత్యేక పోలీసు బలగాలు, స్థానిక పోలీసులు తదితరులు పాల్గోన్నారు.

# ఖబర్దార్ సద్దాం హుస్సేన్

## మతిస్థిమితం లేని మాటలు మాట్లాడితే ఊరుకోం

## నీచిల్లర రాజకీయాలు వేలేరు గ్రామ ప్రజలకు తెలుసు

## వేలేరు మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్

వేలేరు అక్టోబర్ 28 ప్రభాతవార్త:

దొంగే దొంగ అన్నట్లుగా అభివృద్ధికి అడ్డుకాలేసిందే కాక నోరు ఉంది కదా అని అధికంగా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని, ఖబర్దార్ సద్దాం హుస్సేన్ అంటూ మాజీ వేలేరు సర్పంచ్ విజయపురి మల్లి కార్జున్ మీడియా ముఖంగా ప్రస్తుత వేలేరు ఉపసర్పంచ్ సద్దాం హుసేన్ పై మండిపడ్డారు. మండల కేంద్రం వేలేరులోని పలు కాలనీలో బీఆర్ఎస్ ఎంఎల్ఏ అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గ్రామ బిఆర్ఎస్ నాయకులతో కలిసి మల్లికార్జున్ శనివారం ఉదయం ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ. నిన్నటి రోజున మండలంలోని ఓ వ్యాపారవేత్త తన ఇంటి ముందు రోడ్డు ఎత్తుగా ఉండడంలో కాస్త మట్టి తీస్తే చదునుగా ఉంటుందన్న ఆలోచతో నన్ను కలవగా వెంటనే ఆర్.అండ్.బి అధికారులతో చర్చించి ఆర్.అండ్.బి నార్మ్సు కివ్యతిరేకంగా ఎటువంటి చర్యలు చేపట్టకూడదని తెలియజేసిన నన్ను అసభ్యమైన పదిజాలంతో సద్దాం హుస్సేన్ దూషించడం సరికాదు అన్నారు. వయసు, పదవి, అనుభవంకు విలువ నివ్వకుండా వాడు వీడు అని సంబోధించే నీచ స్థాయికి దిగజారిన ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ ఖబర్దార్ అని హెచ్చరించారు. ఒంట్లో చెత్త ఉంది కదా అని చెత్త ప్రసంగం చేస్తే ఊరుకునేరి లేదని బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. తమ కాంగ్రెస్ పార్టీ వక్రబుద్దిని మండల స్థాయిలో శార్థకం చేసుకున్నాడని ఇప్పటికైనా మతి తెచ్చుకొని తగిన మాటలు మాట్లాడాలని హితవు పలికారు. ఆర్ అండ్ బి ఏఈ, జెఈ మాటలను వక్రీకరించి వేలేరు గ్రామ అభివృద్దిని అడ్డుకున్నట్లుగా చిత్రీకరించడం సరైన పద్దతి కాదని విమర్శించారు. ఇన్నేల్ల నా రాజకీయ చరిత్రలో ఎప్పుడు అక్రమ సోమ్ము దాచుకోలేదని కానీ ఏమీ లేని నువ్వు ఒక ఉప సర్పంచ్ అయిన తర్వాత ఐటి కట్టే స్థాయికి ఎదిగినట్టు నువ్వే పలుసంధర్భాలలో చెపుతున్నావని, ఎలా ఎదిగావో, నీ సెటిల్మెంట్ల సంగతి మండల ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. పద్దతి మార్చుకోపోతే బుద్ధిచెపుతామని, నీ అక్రమ సంపాదనతో పాటు అన్నింటికి సాక్షాలు ఉన్నాయని హెచ్చరించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు జోగు ప్రసాద్, మాజీ కుడా డైరెక్టర్ బిల్లా యాదగిరి, నాయకులు భైరి శ్రీనివాస్ భూపతి రాజు, మఠం శ్రీశైలం, సంపత్, కోడూరి రవి, తదితర బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నేతల మాటలు వక్రీకరించడం సిగ్గుచేటు



కురవి, అక్టోబర్28, ప్రభాతవార్త

రాష్ట్రంలో సిఎం కేసిఆర్ మరోసారి అధికారంలోకి రావడం కోసం గారడీలు చేస్తూ ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కురవి పట్టణ అధ్యక్షుడు నారాయణ రాజేందర్‌కుమార్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతో బిఆర్ఎస్ పిరికిపంద చర్యలకు పాల్పడుతుందని, కాంగ్రెస్ నేతల మాటలను వక్రీకరించడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ నేతలు రాష్ట్రంలోని రైతులకు ప్రతి నెల రెండవ తారీఖులోపు రైతుబంధు అందించాలని ఎన్నికల కమీషన్‌కు వినతులు చేస్తే బిఆర్ఎస్ నాయకులు ఆ మాటలను వక్రీకరించి రైతుబంధును కాంగ్రెస్ నాయకులు ఇవ్వొద్దంటున్నారని గ్లోబల్ ప్రచారం చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు అవీర మోహన్‌రావు, మిరియాల లక్ష్మయ్య, కత్తి వెంకన్న, బూర్గుల కృష్ణ, తరాల వీరభద్రం, ఆనందం, వీరన్న, విశ్వనాథం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్28, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు విద్యుత్‌ఘాతానికి గురై ఇల్లు దగ్దమైన సంఘటన శుక్రవారం రాత్రి మండలంలోని అమనగల్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. అమనగల్ గ్రామానికి చెందిన పర్శబోయిన యాదగిరి ఇంట్లో షార్ట్‌సర్క్యూట్‌తో ఇంట్లోని విద్యుత్ తీగెలతో పాటు వంటసామాగ్రి, రూ.50వేల నగదు, ఇతర సామాన్లు దగ్ధమైనట్లు తెలిపారు. అధికారులు స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## క్రీడలకు అనుమతించకపోవడం బాధాకరం

గార్ల, అక్టోబర్28 ప్రభాతవార్త:

వేటవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ప్రతియేటా మద్రిగూడెం గ్రామంలో క్రీడామైదానంలో నిర్వహించు అంతర్‌జిల్లా క్రీడాపోటీలకు అనుమంతించకపోవడం చాలా బాధాకరమని బంజారా యువజన సేవాసంఘం మాజీ అధ్యక్షులు, న్యాయవాది భూక్య హరినాయక్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాంకీరాజు మెమోరియల్‌వారి ఆద్వర్యంలో గత 32సంవత్సరాలుగా అంతర్‌జిలా క్రీడలను నిర్వహించి, బహుమతులు అందజేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఆలయకమిటి, ఆలయ ఈఓ ఏకపక్షనిర్ణయాలతో క్రడపోటీలకు అనుమంతించలేదని ఆరోపించారు. దీంతో గ్రామప్రజలు, యువత, భక్తులు ఎంతో నిరుత్సాహం కనబరుస్తున్నారన్నారు. గ్రామాలలో క్రీడానైపుణ్యాలను మెరుగు పర్చాలనే ఉద్దేశ్యంతో క్రీడలు నిర్వహించి బహుమతులు అందించి క్రీడాకారులను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం గ్రామంలో యువతలో క్రీడా మానసిక ఉల్లాసంతో పాటు పండుగ వాతావరణం ఏర్పడేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో నిర్వహకులు భూక్య హనుమంతునాయక్, బాదావత్ కిష్టయ్య, బాణోత్ చిరంజీవి, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## పార్టీలకు అతీతంగా ప్రజాభిమానాన్ని పొందాను: మడత

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పట్టణంతో పాటు పరిసర ప్రాంత గ్రామాల్లో పార్టీలకు అతీతంగా అభిమానులను సంపాదించుకున్నాని మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మడత వెంకట్‌గౌడ్ అన్నారు. శనివారం స్థానిక జగదాంబ సెంటర్‌లోని ఏక్తా హౌజ్‌లో కార్యకర్తలు, అభిమానులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పట్టణంలోని 24వార్డులలో 20వేలకు పైగా అభిమానులు ఉన్నారని పరిసర ప్రాంత గ్రామాల్లో 30వేలకు పైగా అభిమానులను సాధించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాజకీయాల్లో ఉన్నా లేకున్నా ప్రజల కష్టసుఖాల్లో ఉన్నానాన్నారు. తొర్రూ ర్‌లో జరిగిన సభ సందర్భంగా మంత్రి కేటీఆర్ తనను పార్టీలో కొనసా గాలని ఆహ్వానించారని కానీ అభిమానుల అభీష్టం మేరకు మాత్రమే ముం దుకు కొనసాగుతానన్నారు. సమావేశంలో పలువురు కాంగ్రెస్‌లోకి వెళ్లాలని మరికొందరు భారసలోకి వెళ్లామని పేర్కొన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తనను పార్టీలో కొనసాగాలని తెలిపినట్లు గుర్తు చేశారు. నవంబర్ 1న ఇల్లెందులో జరగనున్న సీఎం సభలో సీఎం స్వయంగా స్టేజీపైకి పిలిచి ఖచ్చితమైన హామీ ఇస్తే భారసలో చేరాలని అభిమానులు సూచించినట్లు తెలిపారు.

## చట్టాలపై అవగాహన కలిగిఉండాలి



మరిపెడ, అక్టోబర్28, ప్రభాతవార్త

విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తొర్రూరు సివిల్ కోర్ట్ జడ్జి ఎం.సరిత తెలిపారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని సాంఘిక సంక్షేమ వసతిగృహంలోని విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిజజీవితంలో ప్రతి ఒక్కరికి ఏదో రకంగా మనకు గాని, మన బంధువులకు గాని కోర్టులు, పోలీస్ స్టేషన్‌లతో పని ఉంటుందన్నారు. అప్పుడు మనకు చట్టాలపై అవగాహన ఉన్నప్పుడు మానకు నష్టం కాకుండా మన సమస్యలను మనమే పరిష్కరించుకోవచ్చన్నారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు మనకు అందుబాటులో ఉన్న లాయర్ల సలహాలు తీసుకొని ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పవన్‌కుమార్, సాంఘిక సంక్షేమ హాస్టల్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణంతో వీరభద్రస్వామి ఆలయ ద్వారబంధనం



కురవి, అక్టోబర్28, ప్రభాతవార్త

చంద్రగ్రహణం శనివారం రాత్రి 1గంటల నుండి 2.33గంటల వరకు ఉన్నందున మండలకేంద్రంలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయానికి ద్వార బందనం చేసినట్లు ఆలయ ఈవో సత్యనారాయణ తెలిపారు. తిరిగి ఆదివారం ఉదయం 4గంటలకు ఆలయాన్ని సంప్రోక్షణ చేసి ఉదయం 5.30గంటల నుండి భక్తులకు స్వామివారి, అమ్మవారి దర్శనభాగ్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ ద్వారబందనం కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్, రమేష్, ఆర్.శ్రీనివాస్, డి.విజయ్, టి.పుణ్యమూర్తి, శివుడు, ఎస్.తేజశర్మ, ఆలయ సిబ్బంది విజయ్, అభిలాష్, రవి, జగన్, సమ్మయ్య, నవీన్, తిలక్, వీరన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ద్రోహి రేవంత్‌రెడ్డి



కురవి, అక్టోబర్28, ప్రభాతవార్త

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గిరిజనుల ద్రోహి అని బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి గిరిజనుల, లంబాడీలను ఉద్దేశించి వెయ్యి రూపాయలకు, గుడుంబాకు ఓట్లు వేస్తారని అనడం బాధాకరం అన్నారు. అంటే లంబాడీలు రేవంత్‌రెడ్డి దృష్టిలో కేవలం ఓట్లు అమ్ముకునే వాళ్ల మాదిరిగా కనిపిస్తున్నారా అంటూ మండిపడ్డారు. గిరిజన జాతిపట్ల హేళనగా మాట్లాడిన రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ తక్షణమే పిసిసి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. మరోసారి గిరిజనులపై నోరుజారితే ఊరుకోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిరోలు ఎంపిటిసి బోజ్యానాయక్, బాధావత్ వీరన్న, శ్రీనునాయక్, యుగేందర్, కిరణ్‌నాయక్, మిట్టునాయక్, సుమన్‌నాయక్, కిస్టునాయక్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

**మహబూబాబాద్ వార్త**
మహబూబాబాద్, తొర్రూరు

## కేసిఆర్ సభకు డబ్బులిస్తామని చెప్పి మోసం చేసిన బిఆర్ఎస్ నాయకులు



మహబూబాబాద్, అక్టోబర్ 28, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో ఈ నెల 27న సిఎం కేసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు మున్సిపాలిటి కేంద్రంలో ధర్మన్న కాలనీ, నందమూరి నగర్ కాలనీకి చెందిన మహిళలను బిఆర్ఎస్ నాయకులు మనిషికి రూ.350 ఇస్తామని చెప్పి తమను రప్పించుకొని ఒక్క పైసా కూడా ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి సత్యవతిరాథోడ్ ప్రెస్‌మీట్ ఉందని తెలుసుకొని అక్కడకు చేరుకొని కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండుటెండలో 47మందితో దాదాపు 2కిలోమీటర్ల మేర కాలినడకన సభకు చేరుకున్నామని అక్కడ ఎలాంటి సదుపాయాలు లేకున్నా ఎండలో నిలబడి సభ పూర్తి అయ్యేంత వరకు కనీసం మంచినీరు కూడా దొరకలేదని వారు వాపోయారు. అయితే రేక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలు మావి అని రోజు కూలి కింద డబ్బులిస్తామని చెప్పి తీసుకెళ్లారని, సభ ముగిసిన తర్వాత కాలనీకి చెరుకున్నాక సంబందిత నాయకున్ని డబ్బులు అడుగగా మీరు సభకు వచ్చారని నమ్మకమేంటని వారిపై దురుసుగా ప్రవర్తించాడని ఆరోపించారు. మా పిల్లల మీద ప్రమాణాలు చేయమని అదేవిధంగా మీరు వండుకొని తినే బియ్యం మీద ప్రమాణాలు చేస్తేనే మీము డబ్బులిస్తామని ఖరాకండిగా చెప్పాడని తెలిపారు. రెండురోజుల కూలి పోయిందని వారు బాధతో చెప్పారు. పరిస్థితి చేయిదాటిపోతుందనే సమాచారంతో స్థానిక నాయకులు వారిని మంత్రిని, ఎమ్మెల్యేను కలువనీయకుండా అడ్డుకోవడంతో చేసేదిమి లేక దిక్కుతోచని స్థితిలో వారు వెనుదిరిగారు.

## పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడి హేయమైన చర్య



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్28, ప్రభాతవార్త

పాలస్తినా దేశంపై ఇజ్రాయిల్ దాడి చేయడం హేయమైన చర్య అని దీనిని ప్రతి ఒక్కరు ఖండించాలని సిఐటియు జిల్లాకార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన సంఘీభావ సభలో ఆయన మాట్లాడుతూ.. పాలస్తీనియన్లు వారి సొంతగడ్డపైనే పరాయి వారైపోయారని అన్నారు. హమస్ దాడిని సాకుగా చేసుకొని గాజాలోని సామాన్య పాలస్తీనియన్లను చంపుతున్నారని అన్నారు. అమెరికా అండతో పాలస్తీనాపై ఇజ్రాయిల్ ఈ నెల 7నుండి చేస్తున్న దాడులను తక్షణమే నిలిపివేయాలంటూ ఐక్యరాజ్యసమితి అనేక తీర్మానాలు చేసినప్పటికీ అమెరికా తన వీటో అధికారాన్ని ఉపయోగిస్తూ కుట్రలకు తెగబడిందని విమర్శించారు. ప్రపంచ దేశాలన్ని ముక్తకంఠంతో ఈ యుద్ధాన్ని ఖండిస్తున్నాయని యుద్దాన్ని వెంటనే విరమించి పాలస్తీనా ఉనికిని గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిటియు జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, వెలిశాల సుధాకర్, వాసం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట ఎమ్మెల్యేగా శంకర్‌నాయక్ గెలుపుఖాయం : బిఆర్ఎస్



<u>నెల్లికుదురు, అక్టోబర్ 28, ప్రభాతవార్త</u>

ఈ నెల 27న మహబాద్‌లో నిర్వహించిన ముఖ్యమంత్రి ప్రజా ఆశీర్వాధ సభకు విచ్చేసిన అశేష జనసముద్రంలా మారిన ప్రజాబలంతో మానుకోట ఎమ్మెల్యేగా శంకర్‌నాయక్ గెలుపుఖాయం అనేది స్పష్టం ఐందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్ రెడ్డి,ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు అనందాన్ని వ్యక్తం చేశారు.శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి అధ్యతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాల్లో ఏదో ఒక్కటి తప్పనిసరిగా ప్రతి ఇంటిలోకి ప్రభుత్వ పథకాలు అందాయన్నారు.ఈ క్రమంలో ముఖ్యమంత్రి సభకు మేము ఊహించిన ప్రజల సంఖ్యకన్నా బారీ స్థాయిలో కదిలారన్నారు.నెల్లికుదురు మండలం నుండి మేము కేవలం 10వేల మందిని అంచనా వేస్తె,దాదాపు 15వేల వరకు ప్రజలు స్వచ్చంధంగా తరలివచ్చారన్నారు.రేపు ఎమ్మెల్యే ఓట్లలో కూడ ఇదే రీతిన దాదాపు 10వేల మేజారిటీ నెల్లికుదురు మండలం నుండి రానుందన్నారు.సమావేశానికి విచ్చేసి అద్భుతంగా విజయవంతం చేసిన ప్రతి ఒక్కరకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. అదే విదంగా మండలంలో నేడు వావిలాల నుండి ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఇంటింటి ప్రచార కార్యక్రమం ప్రారంభించనున్నారన్నారు. ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో మండలంలోని 6రోజులు రొజుకొక్కంటికి 6 గ్రామపంచాయతీల చొప్పున ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలో ఇంటింటికి ప్రచారం నేడు అనగా తేది 29,నవంబర్ 3,8,14,19,24లో కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్, నాయకులు దేవేందర్‌రావు, కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, బత్తిని అనీల్‌గౌడ్, బిక్కునాయక్, యాదగిరిరెడ్డి,ఎండి రహిమాన్, పులి రామచంద్రు, వెన్నాకుల శ్రీనివాస్,బండారి శ్రీనివాస్‌రెడ్డి, సందీఫ్ పటేల్,మంద అశోక్,ఆదిరెడ్డిలతోపాటు పలువురు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## రెడ్యానాయక్ గెలుపు కోరుతూ ప్రత్యేక పూజలు

<u>నర్సింహులపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త</u>



డోర్నకల్ ఎమ్మెల్యేగా రెడ్యానాయక్ గెలుపును కోరుతూ బిఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ రమేష్ బాబు,గ్రామశాఖ అధ్యక్షులు కొండబత్తిని జగదీశ్వర్ మాట్లాడుతూ.... గత 6 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గాన్ని అభిశృద్ధి పథంలో నడిపించారన్నారు.మరోసారి ఎమ్మెల్యేగా రెడ్యానాయక్‌నే ప్రజలు గెలిపించి మండలాన్ని అభివృద్దిలో నడిపించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కర్ల నాగన్న, వార్డు సభ్యులు మధార్,దేవస్థానం పాలకవర్గ సభ్యులు కొదుమూరి వెంకన్న,వీరు నాయక్,తాడబోయిన వెంకన్న,మందుల హేమలత,దూరు యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

<u>నర్సింహులపేట,అక్టోబర్ 28, ప్రభాతవార్త</u>



ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుండే న్యాయ వ్యవస్థ చట్టాలపై అవగాహాణ కలిగి ఉండాలని తొర్రూరు సివిల్ జడ్జు సరిత అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో న్యాయ అవగాహాణ సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జు సరిత మాట్లాడుతూ....విద్యార్ధులు చిన్నతనం నుండి క్రమ శిక్షణ కలిగి ఉండాలని,తెలిసి తెలియని వయస్సులో చేసె చిన్నచిన్న పొరపాట్లే కఠిన శిక్షలకు దారితీస్తాయని, విద్యార్దులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని,చట్టాలపై అవగాహాణ పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై గుండ్రాతి సతీష్,న్యాయవాదులు తలారి గౌస్,కృపావతి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

<u>పెద్దవంగర, అక్టోబర్28, ప్రభాతవార్త</u>

పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధి హనుమాండ్ల ఝాన్సీ యశస్వినిరెడ్డి ఆదేశాల మేరకు పెద్దవంగర మండలంలోని కొరిపెల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడు రంగు మురళిగౌడ్, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు బిసి హరికృష్ణగౌడ్‌లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో సిబ్బండ వర్గాలకు మేలు జరిగే విధంగా 6సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామన్నారు. రాబోయే ఎన్నిల్లో కాంగ్రెస్‌పార్టీకి అండగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు దుర్సోజు సతీష్, ఎర్ర ఉపేందర్, అనిల్, సురేష్, చందు, నవీన్, చరణ్, గణేష్, రమేష్, వెంకన్న, రాంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, కొమరయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రబెల్లి ట్రస్ట్‌చే కోతుల నివారణ చర్యలు

<u>పెద్దవంగర, అక్టోబర్28, ప్రభాతవార్త</u>

మండలంలోని పొచంపల్లి గ్రామంలో ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న కోతులను శనివారం పట్టుకున్నట్లు మండలపార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి పంట, పత్తి తదితర పంటపొలాలు చేతికందే సమయంలో కోతులు అధిక సంఖ్యలో వచ్చి రైతులకు నష్టాన్ని కలిగిస్తున్నాయని అన్నారు. కోతుల బెడద నుండి విముక్తి కలిగించినందున మండల ప్రజలు, రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. మండలపార్టీ ఇంచార్జ్ ఎర్రబెల్లి గోపాల్‌రావు, కేతిరెడ్డి సోమనర్సింహరెడ్డి, శ్రీరామ్ సుధీర్, సుధాకర్, బానోత్ రవీందర్, జాటోతు కమలాకర్, సమ్మయ్య పాల్గొన్నారు.

## బడే నాగజ్యోతి భారీ మెజారిటీతో గెలవాలని గ్రామ దేవతలకు పూజలు

<u>ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:</u>

శనివారం ఏటూరునాగారం మండల కేంద్రంలో గల బొడ్రాయి గ్రామ దేవత దగ్గర కొబ్బరికాయలు కొట్టి ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి భారీ మెజారిటీతో గెలవాలని మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం మొదలు పెట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునిల్ కుమార్, జిల్లా కోఆప్షన్ ఎండి వలిబియా సలీం, ఎంపీపీ ఎంతటి విజయనాగరాజు, మాజీ అధ్యక్షుడు కునూరు మహేష్ గౌడ్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ములుగు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ ఖాజాపాషా, సప్పిడి రాంనర్సయ్య, బెడిక రమేష్, కుమ్మరి చంద్రబాబు, కాకల మర్రి భాస్కరరావు, జాడి బోజారావు, కాల రాజేందర్, బాసాని శేఖర్, ఆకుల సాంబయ్య, నూతి రమేష్, ఎర్రల ఎల్లయ్య, ఈసం స్వరూప, మాదరి రాంబాబు, దేపాక శ్రీరాములు, జగదంపుల సమ్మయ్య, లాలు, చిన్న పెళ్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి నరసింహా స్వామిని దర్శించుకున్న రోడ్డు భవనాల శాఖ అభివృద్ధి చైర్మన్

<u>మంగపేట రూరల్ ప్రభాతవార్త:</u>



మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృ సింహస్వామిని దర్శించుకున్న రోడ్డు భవనాల శాఖా అభివృద్ధి చైర్మన్ మెట్టు శ్రీనివాస్ దంపతులతో స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలచ సంప్రదాయం ప్రకారం ఆలయ చైర్మన్ నూతలకంటి ముకుందం, ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ, రాఘవ చార్యులు, ఈశ్వర్ చంద్ శర్మ, పవన్ కుమార చార్యులు స్వాగతం పలికారు. తరువాత గర్భాలయంలో స్వామి వారకి వారి పేరు మీద అర్చన చేసి స్వామి వారి విశిష్టత వివరించి తదనంతరం ఆశీర్వచనం చేసి తీర్ధప్రసాదాలు శేషవస్త్రాలు అందచేశారు.

## కాషాయజెండ ఎగరడం ఖాయం

<u>నర్సింహులపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త</u>



డోర్నకల్ గడ్డపై కాషాయజెండ ఎగురవేయడం ఖాయమని బిజేపి ఎమ్మెల్యే అభ్యర్తి భూక్య సంగీత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...బిజేపి అదిష్టానం తెలంగాణలో ముఖ్యమంత్రిని బిసి అభ్యర్ధులను చేస్తామనడం హర్షనీయం అన్నారు.డోర్నకల్ ప్రజలు బిజేపి వైపు ఉన్నారని,రాబోవు ఎన్నికల్లో బిజేపి గెలువడం తప్పదన్నారు.కొంతమంది నాపై గిట్టనివారు నన్ను బదునాం చేయాలని కుయ్యుత్తులు పన్నుతున్నారని అవేమి ప్రజలు నమ్మరని,నేను ఎవ్వరికి బెదిరేది లేదని ఘాటుగా స్పందించారు.అనంతరం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తు తనకు ఓటువేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షునిగా జెల్ల భాస్కర్

<u>తొర్రూరు రూరల్, అక్టోబర్28, ప్రభాతవార్త</u>



మాదిగ లాయర్ల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షు నిగా మండంలోని గుర్తుర్ గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది జెల్ల భాస్కర్ నియా మకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 8సంవత్సరాల నుండి వివిధ కోర్టులల్లో పనిచేస్తూ పేద ప్రజల పక్షాన కేసులు వాదించి వారి పక్షాన నిలిచానన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి తొర్రూరు కోర్టులో ప్రాక్టీస్ చేస్తూ జాతి ఉద్యమంలో చురుకుగా పనిచేస్తున్న నాకు జిల్లా అధ్యక్షునిగా అవకాశం కల్పించిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వీరేశ్, జాతీయ అధ్యక్షుడు వివి రత్నంలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

# బిఆర్ఎస్ మాటలు నమ్మి మోసపోవద్దు



### బిజెపి అభ్యర్థి హుసేన్‌నాయక్

గూడూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త

ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ వారి మాయ మాటలు నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దని బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు, ఆ పార్టీ మానుకోట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి జాటోతు హుసేన్‌నాయక్ అన్నారు. పల్లె పల్లెకు బిజెపి..ఇంటింటికి హుసేన్‌నాయక్ ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా శనివారం గూడూరు మండలకేంద్రంలో ఆయన పర్యటి ంచారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి ఆయా కుటుంబాల వారిని కలిసి బిజెపిని గెలిపి ంచాలంటూ కోరారు. గ్రామాల్లో అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. కేంద్రం ఇచ్చిన నిధులతోనే పదేళ్లుగా గ్రామాలు బాగుపడుతు న్నాయని, బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని అన్నారు. ఎన్నికల వేళ మళ్లీ బిఆర్ఎస్ ప్రలోభాలు, మాయమాటలతో ప్రజలముందు కొస్తున్నదన్నారు. స్థానికుడిగా ఉన్న తనను ఈసారి ఆశీర్వదించాలని, అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానన్నారు. నియోజకవర్గంలోని దాదాపు అన్ని గ్రామాల్లో 50 రోజులుగా గడపగడపకు వెళుతున్న తాను అనేక సమస్యలు గుర్తించడం జరిగిందని, వాటన్నింటి పరిష్కారం కొరకు కృషి చేస్తానని అన్నారు. గూడూరు, చంద్రుగూడెం, గొల్లగూడెం ప్రాంతాల్లో శనివారం ఆయన పాదయాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వాంకుడోతు మోతీలాల్, జిల్లా నాయకులు మెరెడ్డి సురేందర్, గుగులోతు రాంబాబు, పడాల నాగరాజు, చెల్పూరి శ్రీశైలం, అసెంబ్లీ కన్వీనర్ సిద్దార్థ, సమ్మెట సుధాకర్, మేర్గు మల్లయ్య, బోడ వెంకన్న, ప్రసన్నకుమార్, చీకటి కిరణ్, గడిల రాజు, చెవుల క్రాంతి, బురగాని సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

**పార్టీలో చేరిన వారికి సన్మానం..**

సూర్యాపేట జనగర్జన సభలో ఈనెల 27న బిజెపిలో చేరిన మాజీ జెడ్పీటీసి ధర్మారెడ్డితో పాటు సర్పంచ్‌లు, ఇతర నాయకులను హుసేన్‌నాయక్ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ఈమేరకు మర్రిమిట్ట శివారులోని మామిడితోటలో ఆరోజు మధ్యాహ్నం నిర్వహించిన సమావేశంలో కొత్తగా పార్టీలో చేరిన వారిని స్థానిక బిజెపి శ్రేణులకు హుసేన్‌నాయక్ పరిచయం చేసారు. బిజెపి విధానాలు, అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై బిజెపిలోకి చేరిన వీరికి స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడంతో పాటు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని గెలిపించు కునేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం అదేరోజు సాయం త్రం గొల్లగూడెం ప్రాంతంలో నిర్వహించిన పాదయాత్రలో ధర్మారెడ్డి టీం పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కేసీఆర్ పాలననే ప్రజలు నమ్ముతున్నారు



కేసముద్రం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

రాష్ట్రంలో సిఎం కేసిఆర్ నేతృత్వంలో కొనసాగుతున్న సుపరిపాలననే ప్రజలు నమ్ము తున్నారని, మరోమారు బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని కేసముద్రం ఎంపిపి ఓలం చంద్రమోహన్, జెడ్పీటీసి రావుల శ్రీనాధ రెడ్డిలు అన్నారు. కేసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మానుకోట నియోజకవర్గంలో శంకర్‌నాయక్ గెలుపు కూడా సిఎం సభ విజయవంతం ద్వారా తేటతెల్లమైందన్నారు. సిఎం సభ విజయవంత మైన తీరు విమర్శకులకు చెంపపెట్టుగా అయిందన్నారు. మండలం నుండి సిఎం సభకు పెద్దెత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులకు, నాయకులకు, ప్రజాప్రతినిధులకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచ్‌ల జిల్లాఫోరం అధ్యక్షుడు సత్యనారాయణరావు, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎండి నజీరహ్మద్, కమటం శ్రీనివాస్, నాయకులు నీలం దుర్గేష్, ఊకంటి యాకుబ్‌రెడ్డి, టౌన్ అధ్యక్షుడు గుగులోతు వీరు, ఎంపిటిసి మండల ఫోరం అధ్యక్షుడు సట్ల వెంకన్న, ఎంపిటిసి రవి, గడుపుల మహేందర్ పాల్గొన్నారు.

**గూడూరులో..**

ఈనెల 27న మానుకోటలో జరిగిన సిఎం ప్రజా ఆశీర్వాద సభకు గూడూరు మండలం నుండి స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలకు బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్‌లు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పిలుపు మేరకు తరలివచ్చిన మండల, గ్రామ కమిటీలు, ప్రజా ప్రతినిధులకు కూడా వారు దన్యవాదాలు తెలి పారు. సంపత్‌రావు, నర్సింహనాయక్, వైస్‌ఎంపిపి ఆరె వీరన్న, కటార్‌సింగ్, సోము, రవి, హైమద్, సునిల్ పాల్గొన్నారు.

## నాగజ్యోతి గెలుపు కోరుతూ పూజలు



గంగారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

ములుగు బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోరుతూ ఆ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో మండలంలోని కోమట్లగూడెం గ్రామ బొడ్రాయి వద్ద శనివారం పూజలు నిర్వహించారు. గ్రామంలోని ఇతర గ్రామ దేవతల వద్ద కూడా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పూజలు నిర్వహించారు. పురోహితుడు కృష్ణమాచారితో దేవతలకు ప్రత్యేక పూజలు చేయించారు. నాగజ్యోతి ములుగు ఎమ్మెల్యే కావాలని, కెసిఆర్ మూడోసారి సిఎం కావాలని గ్రామ దేవతలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు దుర్గం రాములు, నాయకులు చెన్నూరి వెంకన్న, పిఎసిఎస్ డైరెక్టర్ దుర్గం సమ్మయ్య, గొగ్గుల లక్ష్మయ్య, దుర్గం సాంబయ్య, దుర్గం నారాయణ, జనగం వెంకన్న, పైరి శంకర్, జాడిపాపయ్య, జనగం తిరుపతి, జనగం శ్రీను, రవి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

### హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి

రాయపర్తి, అక్టోబర్ 28, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని జింకురాతండా, ఎర్రగట్టుతండా, కేశవపురం, ఆరెగూడెం, కోలనుపల్లి, కొండూరు, బురహాన్‌పల్లి గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఇంటింటికి ఝాన్సీ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేస్తామని అన్నారు. బ్లాక్ కాంగ్రెష్ అధ్యక్షులు జాటోతు హమ్యానాయక్, నెమరుకొమ్ముల వెంగల్‌రావు, ముత్తినేని సోమేశ్వర్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, పెండ్లి మహేందర్‌రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, జినుగు రత్నాకర్‌రెడ్డి, కుందూరు విక్రమ్‌రెడ్డి, ఆసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చిర్ర మల్లయ్య, గుగులోతు శ్రీనివాస్, గబ్బెట బాబు, ఇల్లందుల భగవాణ్, చిన్నపాక ఎల్లయ్య, ఉల్లెంగుల నర్సయ్య, సోమిరెడ్డి, చికుముల రాజు తదితరులు పాల్గొన్నారు.




## కూతురు పెళ్లికి ఆర్థికసాయం



కేసముద్రం రూరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన యువత యూత్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు కోమాకుల రమేష్ కూతురు వివాహానికి యువత యూత్‌క్లబ్, కాంగ్రెస్‌పార్టీ తరుపున రూ.ఒక లక్ష 116 నగదును అందజేశారు. ప్రతి ఒక్కరు సేవా బావాన్ని కలిగి ఉండాలని ఇతరులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకుంటేనే మన జీవితానికి సార్ధకత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యువత యూత్‌క్లబ్ అధ్యక్షుడు అరిగే విజేందర్, కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు, నాయకులు నలకుర్తి ఉప్పలయ్య, పలుస వెంకన్న, కట్ల పాపయ్య, తండ శ్రీనివాస్, పబ్బతి రాజేందర్‌గౌడ్, తండ సంపత్, ఎండి.షబ్బిర్, రాకేష్‌గౌడ్, తండా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో కొమురంభీం వర్ధంతి

గూడూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త

గూడూరు మండల కేంద్రంలో వచ్చే నెల 3న మన్యం వీరుడు కొమురంభీం 83 వర్ధంతిని తుడుందెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు లింగాల కిరణ్‌కుమార్ తెలిపారు. ప్రత్యేకమైన ఆదివాసీ రాజ్యం కొరకు, ఆదివాసీల హక్కుల కొరకు పోరాడి అమరుడైన కొమురంభీంను ప్రతి ఆదివాసీ బిడ్డ స్మరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అందుకొరకు కొమురంభీం వర్ధంతి కార్యక్రమానికి మండలంలోని అన్ని ఆదివాసీ గ్రామాల ఆదివాసీ ప్రజలు, యువకులు, మహిళలు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కిరణ్‌కుమార్ కోరారు.

## చోరికి పాల్పడిన వ్యక్తి అరెస్టు

కేసముద్రం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని అమీనాపురం గ్రామంలో ఈనెల 22న జరిగిన చోరీ సంఘటనలో మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సకినాల సాయికుమార్‌ను శనివారం అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ కోగిల తిరుపతి తెలిపారు. అమీనాపురం గ్రామానికి చెందిన కళ్లెం పుల్లయ్య ఇంట్లో రూ.51 వేలు చోరీ గురైన సంఘటనలో భాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్న క్రమంలో ఈ చోరీకి పాల్పడిన వ్యక్తిని గుర్తించి శనివారం అమీనాపురం గ్రామంలోనే పట్టుకున్నట్లు తెలిపారు. అతని నుండి 41 వేలు రికవరీ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## 20 లీటర్ల గుడుంబా పట్టివేత

గూడూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త

ద్విచక్రవాహనంపై అక్రమంగా తరలిస్తున్న 20 లీటర్ల గుడుంబాను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు గూడూరు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. మండలంలోని హేముతండా శివారులో శనివారం రూట్ వాచ్ చేస్తుండగా గుడుంబా పట్టుకున్నట్లు తెలిపారు. ఖానాపురం మండలం నాజీతండాకు చెందిన బానోతు రాకేష్ తన ద్విచక్రవాహనంపై గుడుంబాను అక్రమంగా తరలిస్తున్న క్రమంలో పట్టుకొని అతనిపై కేసు నమోదు చేసి గుడుంబాను, ద్విచక్రవాహనాన్ని సీజ్ చేసినట్లు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో హెచ్‌సి బుచ్చయ్యతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎం సభకు తరలివచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు

**మొదటి పేజి తరువాయి :**

*మహబూబాబాద్, అక్టోబర్28, ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో ఈ నెల 27న నిర్వహించిన బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు జిల్లా నలుమూలల నుండి ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేసినందుకు ప్రజలకు రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఎమ్మెల్యే శంకర్‌నాయక్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల్లో సిఎం సభ ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. రైతుబంధు వద్దు, సంక్షేమ పథకాలు ఆపాలన్న కాంగ్రెస్ నేతలపై



అన్నదాతలు, ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. గిరిజనులను అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని సిఎం కేసిఆర్ పాలనలో గిరిజనులకు ఆత్మగౌరవం పెరిగిందన్నారు. గతంలో ప్రభుత్వాలు రైతుల నుండి డబ్బులు వసూలు చేసేవారిని ఇప్పుడు సిఎం కేసిఆర్ రైతులకే డబ్బులు ఇస్తున్నారన్నారు. కాంగ్రెస్‌ను 11సార్లు గెలిపిస్తే వ్యవసాయం దండగ చేశారని, 11సార్లు రైతుబంధు ఇచ్చి వ్యవసాయాన్ని పండుగ చేసింది సిఎం కేసిఆర్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి పార్టీలు కనుమరుగు అవడం ఖాయం అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్, జెడ్పిచైర్‌పర్సన్ ఆంగోతు బిందు, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, సుధగాని మురళి, చిట్యాల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లయ్యనాయక్ పట్ల రేవంత్‌రెడ్డి అనుచిత వాఖ్యలు సరికాదు

**- ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్**

*నర్సంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకుడు బెల్లయ్యనాయక్ పట్ల టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసి వాఖ్యలు అర్ధరహితమని లంబాడి జాతికే అవమానకరమైనవని ఓడీసీ ఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ విమర్శించారు. శనివారం పాఖాల రోడ్డు సెంటర్‌లోని సాయి రియల్‌ఎస్టేట్ కార్యాలయంలో లంబాడీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రామస్వామినాయక్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి లంబాడీ కులస్తులను అవమాన పరుస్తూ గుడుంబాకు పైసలకు అమ్ముడుబోయే జాతి అని అనడం సరికాదని వెంటనే ఆయన వాఖ్యలను వెనుకకు



తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించారని లంబాడీ తండాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశాడన్నారు. రాభోయే ఎన్నికల్లో తండావాసులు ఐక్యంగా ఉండి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ కో చైర్మన్ బెల్లయ్యనాయక్ పట్ల అనుచితమైన వాఖ్యలు చేయడం రేవంత్‌రెడ్డి అగ్ర కుల అహం కారానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో ఉన్న 79 నియోజక వర్గాల్లో లంబాడీ కుల బాంధవులు కాంగ్రెస్ పార్టీని పతనం చేయా లన్నారు. నవంబర్ 1న డివిజన్‌లోని అన్ని మండలాల్లో ఐక్య కార్యచరణతో ముందుకు వెళ్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత పెద్ది సుదర్శన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించేందుకు ముందుకు వెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు భూక్య జగన్, ఖానాపురం మాజీ జడ్పిటిసి బాలునాయక్, చెన్నా రావుపేట మాజీ జడ్పిటిసి విజయ బద్దునాయక్, సర్పంచ్‌లు సుమన్‌నాయక్, హక్కినాయక్, కిషన్, భద్రు, తదతరులు పాల్గొన్నారు.

# ఎల్లవేళలా మీ ఇంటి బిడ్డగా తోడుంటా..

**అన్ని వర్గాలకు గొప్పగా కమ్యూనిటీ హాళ్లు కట్టించాం**

**గతకాలం ప్రస్తుత కాలంలో అభివృద్ధిపై చర్చించండి**

**అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా కేసిఆర్ మేనిఫేస్టో,**

**బిఆర్ఎస్‌లో కొనసాగుతున్న చేరికలు**

**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

*వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 38వ



డివిజన్‌లోని ముఖ్యులతో మున్నూరు కాపు కమ్యూనిటీలో హాల్‌లో ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య వచ్చిన 77 సంవత్సరాల్లో 67 సంవత్సరాలు ఇతర రాజకీయ పార్టీలు పాలించాయని కేవలం 10 స ంవత్సరాలు మాత్రమే కేసిఆర్ పాలన అందించారని అన్నారు. ఈ పది సంవత్సరాల్లో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచి సబ్బండ వర్గాలను గొప్పగా ఆదుకుని రాష్ట్రాన్ని గొప్పగా ముందుకు తీసుకు పోయా రన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ మంత్రి కేటిఆర్ మార్గ నిర్ధేశంలో వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని కనివిని ఎరుగని



రీతిలో రూ.4100 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిం దన్నారు. రూ.1250 కోట్లతో 24 అంతస్తుల ఆస్పత్రి నిర్మాణం జరుగుతుందని, అక్కడ సకల సదుపాయాలతో అన్ని రకాల వైద్యాలు అందుతాయని గతంలో లాగా అత్యవసరాలు ఉంటే హైద రాబాద్ పోనవసరం లేదన్నారు. వరంగల్ గడ్డపై అతిపెద్ద ఆస్పత్రి మనకు అందుబాటులో రాబో తుందన్నారు. మన బిడ్డలు గొప్పగా చదువు కోవాలని నియోజకవర్గంలో ఏడు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కో విద్యార్థికి లక్షా ఇరవైవేల రూపాయలు వెచ్చించి నాణ్యమైన విద్య, మంచి భోజనం అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ప్రధాన రహదారులైన చౌరస్తా మండి బాజర్ ఇతర రోడ్లను గత పాలకులు విస్మరిస్తే తాను ఎమ్మెల్యే అయ్యాక ఆ రోడ్లన్నీ పూర్తి చేసి అద్భుతంగా మార్చానన్నారు. నియోజవర్గంలోని అన్ని డివిజన్లలో ఇప్పటికి అంతర్గత సిసి రోడ్లు పూర్తవుతున్నాయాన్నరు. కొన్ని చోట్ల పనులు ప్రారంభించామని తెలిపారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు భవనానికి కీర్తిశేషులు గజ్జల పాపయ్య, ఆగమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు, రామనాధం, గజ్జల సత్యనారాయణ, గజ్జల రమేష్ బాబు, గజ్జల రామకృష్ణ వారు స్థల దాతులుగా నిలిచి సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

**బిఆర్ఎస్‌లో కొనసాగుతున్న చేరికలు**

వరంగల్ 34వ డివిజన్‌లో కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి ఆధ్వర్యంలో డివిజన్‌కు చెందిన బిజెపి సీనియర్ నాయకులు దాసి సురేందర్, కాంగ్రెస్ మాజీ డివిజన్ అధ్యక్షులు పరిమళ్ల భిక్షపతి, పాసికంటి మురళీ, అలాగే పలు డివిజన్లకఉ చెందిన పలువురు నాయకులు,యువత శనివారం శివనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి నరేందర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు మిట్టపల్లి కట్టమళ్లు, గజ్జల రామకృష్ణ, ఇనుముల మల్లేశం, యూత్ అధ్యక్షులు బొల్లం కార్తిక్, ముఖ్య నాయకులు, కార్యక్తలు, మహిళలు పెద్దఎత్తున హాజరయ్యారు.

# ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలి

*మహబూబాబాద్, అక్టోబర్27, ప్రభాతవార్త*



ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర డిజిపి అంజనీకుమార్ అన్నారు. శనివారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆయా జిల్లాల ఎస్పిలతో మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం లాంగ్ పెండింగ్ కేసులు, సైబర్ నేరాలు, ఇతర అంశాల గురించి చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబాబాద్ జిల్లా నుండి అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య, డిఎస్పి సత్యనారాయణ, తొర్రూరు డిఎస్పి వెంకటేశ్వరబాబు, సిసిఎస్ డిఎస్పి మోహన్, ఎస్.బి ఇన్‌స్పెక్టర్ బాలాజీ, వరప్రసాద్, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారులకు ముందస్తు శిక్షణ

*మహబూబాబాద్, అక్టోబర్ 28, ప్రభాతవార్త*



మహబూబాబాద్‌లోని ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న మెడికల్ ఆఫిసర్, ఎమ్ఎల్‌హెచ్‌పిఎస్ వైద్యాధికారులతో ముందస్తు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా వైద్యాధికారి అంబరీష తెలిపారు. శనివారం జిల్లా ఐడిఓసి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. నేషనల్ క్వాలిటి అసూస్‌మెంట్ టీం విజిట్‌లో భాగంగా ఈ నెల 31 నుండి నవంబర్ 1వరకు జిల్లాలోని పది ఆరోగ్య సబ్‌సెంటర్‌లను విజిట్ చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మెటర్నల్ చైల్డ్ హెల్త్, యు విన్ యాప్, ఐహెచ్ఐసి, ఈ సంజీవని, అసంక్రమిత వ్యాదులు, నేషనల్ ఇరాడికేషన్ పోగ్రాం లెప్రసి, నేషనల్ వెక్టార్ బాన్ కంట్రోల్ పోగ్రాం, ఇతర నేషనల్ హెల్త్ పోగ్రాంలను చూడడం జరుగుతుందన్నారు. ఈ ప్రోగ్రమ్‌లను చూడడానికి స్టేట్ నోడల్ పర్సన్ శ్రీనివాస్ జిల్లా వస్తున్నట్లు ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ప్రోగ్రాం ఆఫిసర్‌లు, మల్టీ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్, డిఐఓ రాజ్‌కుమార్, సబ్‌యూనిట్ ఆఫిసర్ శ్రీనివాస్, డిపిఎం రుక్మొద్దిన్, కెవి రాజు, డిడియం సౌమిత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలు వుంటే వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయండి

**..వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

*వరంగల్ క్రైం అక్టోబర్ 28 ప్రభాతవార్త:*



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏదైనా శాంతి భద్రతలకు సంబందించిన ఏదైనా సమస్యలు వుంటే పోలీస్ కమిషనర్ ఫిర్యాదు చేయాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఎన్నికల దృశ్యా వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజల నుండి ఫిర్యాదులను ప్రత్యక్షంగా స్వీకరించబడటం లేదు. కావున ప్రజలు తమ ఫిర్యాదులు పోలీస్ కమిషనర్ కు చేరేందుకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ వాట్సాప్ నంబర్ 8712685257 కు లేదా డయల్ 100 నంబర్ కు ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని. వీటి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో పాట్లు, వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి ఫిర్యాదుదారులకు న్యాయం చేసేవిధంగా చర్యలు తీసుకో బడుతాయని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.